RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 03.02.2026 | సంపుటి :12 సంచిక : 195 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

న్యాయానికి అంకితమైన జీవితం

మహాయోధుడి గౌరవం

రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తా. ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ ఈ అవార్డు మాత్రం ఎంతో గొప్పదిగా ప్రత్యేకమైనది. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి కలిగిన వ్యక్తి. ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావులు.
- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డికి రావి నారాయణ రెడ్డి జాతీయ పురస్కారాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీపీఐ నేతలు చాడ వెంకటరెడ్డి, నారాయణ , పల్లా వెంకట రెడ్డి , అజీజ్ బాషా, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, తెలుగు యూనివర్సిటీ మాజీ వీసీ ఎస్వీ సత్యనారాయణ, అమర వీరుల స్మారక ట్రస్టు కార్యదర్శి కంది మల్ల ప్రతాప్ రెడ్డి, సంగీత దర్శకుడు వందే మాతరం శ్రీనివాస్ తదితరులు

జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డికి రావి నారాయణ రెడ్డి జాతీయ పురస్కారం

నిబద్ధత గలవారికి రావి నారాయణరెడ్డి పురస్కారం నిజమైన గౌరవం

- మా ప్రభుత్వం ఆయన స్ఫూర్తితోనే పనిచేస్తోంది
- అవార్డు ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- అన్నింటిలోకెల్లా ఇదెంతో ప్రత్యేకమైన అవార్డు
- వందల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఆదర్శమూర్తి
- జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారని, నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారని గుర్తుచేశారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారన్నారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుందని, ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పినట్టు వివరించారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి అని కితాబిచ్చా రు. ప్రజల నుంచి తిరస్కారం పొందినా నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదని అన్నారు. ప్రజల్లో చైతన్యం నింపిన వారే గొప్ప నాయకులు అవుతారని, రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ నేతలు చాడ వెంకట రెడ్డి, నారాయణ , పల్లా వెంకట రెడ్డి , అజీజ్ బాషా, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, తెలుగు యూనివర్సిటీ మాజీ వీసీ ఎస్వీ సత్యనారాయణ, అమర వీరుల స్మారక ట్రస్టు కార్యదర్శి కంది మల్ల ప్రతాప్ రెడ్డి, సంగీత దర్శకుడు వందే మాతరం శ్రీనివాస్ హాజరయ్యారు.

తప్పుచేస్తే విచారణ జరపొద్దా?

- అక్రమ మార్గాలను ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదు
- అధికార దుర్వినియోగంతో వందల ఎకరాలు, వేల కోట్లు సంపాదించారు
- హూందాగా తప్పుకుంటే కొంతైనా గౌరవం నిలబడేది
- మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- ఈ తరానికి జైపాల్ రెడ్డి, జస్టిస్ సుదర్శన్ రెడ్డి వంటివారు స్ఫూర్తి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించిందని రేవంత్ రెడ్డి వివర్శించారు. వందల ఎకరాల ఫాంహౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకే వచ్చాయని, బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని దుయ్యబడ్డారు. మీరు జాతిపిత ఎలా అవుతారు? ఉద్యమకారులు ఎలా అవుతారు? అని నిలదీశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అక్రమమార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా విచారణ తప్పదని స్పష్టం చేశారు. ప్రజలు తిరస్కరించిన పుడు నాయకులు అర్థం చేసుకోవాలని, మిగతా 2లో..

'ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారు. ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ. కోదండరామ్ ఉద్యమకారుడు కాదా? తలుపులు బద్ధలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా? అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా? పోలీసులు తలుపులు బద్ధలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా? నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారు' - సీఎం రేవంత్ రెడ్డి

సంక్షోభం నుంచి సంక్షేమంవైపు పరుగులు

సమాచారశాఖ ఆధుకనీకరించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

ప్రజా ప్రభుత్వ ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతోందని వెల్లడి



హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఒక్కో ఇటుక పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసు కుంటున్న ప్రతి నిర్ణయం.. ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతోందని చెప్పారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన ఇలా అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయన్నారు. సోమవారం సచివాల యంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ మార్పులను ప్రజ లకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకమని ఆ యన అభిప్రాయపడ్డారు. ప్రసుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవం తంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు మంత్రి సూచించారు.సమాచారశాఖ స్పెషల్ కమిష నర్ ప్రియాంక, ముఖ్యమంత్రి కార్యాలయ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గుర్రం మల్సూర్ పాల్గొన్నారు.

మళ్లీ పాతరోజులు గుర్తుకొస్తున్నాయి

60 సార్లు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి సాధించిందేంటి?

రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది:కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కేసీఆర్‌కు సిట్ నోటీసులను నిరసిస్తూ ఆదివారం రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు కదిలారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయని చెప్పారు. పార్టీ క్యాడర్‌కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు. మేడారం జాతర ఏర్పాట్లలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. దావోస్ ఒప్పందాల ద్వారా వచ్చిన పెట్టుబడులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు."కేసీఆర్ నందినగర్ వస్తే అధికారికంగా 900 మంది పోలీసులను పెట్టారు. అనధికారికంగా ఆ సంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుంది. హైదరాబాద్‌లో పట్టపగలే కాల్పులు, దోపిడీ ఘటనలు జరుగుతున్నాయి. యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ కొనసాగుతోంది. నల్లమలసాగర్ విషయంలో తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారు. రాష్ట్రానికి నష్టం జరుగుతోంది. సింగరేణి బొగ్గు కుంభకోణం అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన సమాధానం లేదు. సీబీఐ, సిట్టింగ్ జడ్జి విచారణ కోరుతుంటే ఎందుకు వెనక్కిపోతున్నారు? కేంద్రమంత్రి మిగతా 2లో..

ఎవరిపైనా కక్షసాధింపు చర్యలుండవు

ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను మిగతా 2లో..

మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

మంత్రి అడ్లూరి కుమార్ సంచలన వ్యాఖ్యలు

2లో..

పాడి కౌశిక్ రెడ్డిపై హెచ్ఆర్‌సీలో ఫిర్యాదు

పోలీస్ అధికారిని ఆయన మతం పేరుతో దూషించారని ఫిర్యాదు

నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరిన కమిషన్ సభ్యులు

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మరో షాక్ తగిలింది. ఇటీవల కరీంనగర్ జిల్లా వీణవంకలో పోలీసులపై ఆయన చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు అందింది. పోలీస్ అధికారిని ఆయన మతం పేరుతొ దూషించారని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును కమిషన్ సభ్యులు శివాడి ప్రవీణ పరిశీలించి ఈ విషయంలో నివేదిక ఇవ్వాలని డీజీపీని కోరారు. ఈ నెల 20వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని కోరారు.ఫిర్యాదు సందర్భంగా మీడియాతో మాట్లాడిన పాడి కౌశిక్‌రెడ్డి ముస్లింలపై అభ్యంతర వ్యాఖ్యలు చేశారని, ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌశిక్ రెడ్డిని 24 గంటల్లోపు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఫహీం ఖురేషి డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి మిగతా 2లో..

హైదరాబాద్ - బెంగళూరు

@2 గంటలు

హైస్పీడ్ కారిడార్ పూర్తైతే గణనీయంగా తగ్గనున్న ప్రయాణసమయం

హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయి

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. తెలంగాణలో రైల్వే అభివృద్ధి పను లకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. హైస్పీడ్ రైళ్లు తెలంగాణ, ఏపీకి గేమ్ ఛేంజర్‌గా మారుతాయని వెల్లడిం చారు."హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయి. దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చు. పుణెకు 1.55 గంటల్లో, చెన్నైకి 2.55 గంటల్లో చేరుకోవచ్చు. హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కి.మీ వేగంతో పరుగులు పెడతాయి" అని మంత్రి వివరించారు.

చైనా సైన్యం భారత సరిహద్దుల్లోకి చొరబడుతోంది

- ఆ విషయాన్ని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో ప్రచురించారు
- లోక్‌సభలో రాహుల్ ఆగ్రహం
- ప్రచురణ కానీ పుస్తకంలోని అంశాలపై ఎలా మాట్లాడుతారు?
- ఖండించిన కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్
- ప్రభుత్వం అతిగా స్పందించింది: శశిథరూర్
- ఎందుకు భయపడుతున్నారు?: ప్రియాంక

న్యూఢిల్లీ(జనంసాక్షి): లద్దాఖ్, డోక్లాం ప్రతిష్టంభన గురించి కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నలతో గందరగోళం నెల కొంది. చైనా సైన్యం భారత సరిహద్దుల్లోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఓ మ్యాగజైన్ ప్రచురించింది. ఆ వివరాలను రాహుల్ లోక్‌సభలో ప్రస్తావించారు. ఆయన వ్యాఖ్యలను కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. రాహుల్ చెబుతున్న పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని.. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని అమిత్ షా మండిపడ్డారు. స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ..వార్తాపత్రికల క్లిప్పింగులు, ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను లోక్‌సభలో ప్రస్తావించకూడదని రూల్ బుక్ నియమాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై, ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడాలని రాహుల్‌కు మిగతా 2లో..

తాడిచర్ల-1 బొగ్గు గనులను

తెలంగాణకు కేటాయించాం

రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): తాడిచర్ల - 1 బొగ్గు గనుల విషయంలో కేంద్రం స్పష్టత ఇచ్చింది. 2015 ఆగస్టు 31న తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. 2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం తర్వాత.. 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారిందని తెలిపారు. వ్యాపారపరమైన కార్యకలాపాలకు ఉపయోగించే గనులన్నింటినీ వేలం ద్వారానే కేటాయించాలని ఉన్నత స్థాయి కమిటీ కీలక మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
03.02.2026

యురోపియన్ ఆర్మీ ఏర్పాటు అత్యంత ప్రమాదకరం

ఈయూ ప్రతినిధి కాజా కల్లాస్

న్యూయార్క్: గ్రీన్‌లాండ్ విషయంలో ఇటీవల అమెరికా, ఐరోపా దేశాల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ పరిణామాల నేపథ్యంలో యురోపియన్ ఆర్మీ ఏర్పాటు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, దీన్ని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ వ్యతిరేకించారు. ఐరోపా సైన్యం ఏర్పాటు చాలా ప్రమాదకరమని హెచ్చరించారు.“ఐరోపా సైన్యం అవసరమని చెప్పేవారు.. బహుశా ఈ విషయాన్ని ప్రాక్టికల్‌గా ఆలోచించి ఉండరు. యూరప్ దేశాలు ఇప్పటికే నాటోలో ఉన్న నేపథ్యంలో.. ఒక ప్రత్యేక సైన్యాన్ని సృష్టించలేరు. యుద్ధం వంటి సంక్షోభ సమయాల్లో 'ఎవరు ఎవరికి ఆదేశాలు జారీ చేస్తారు?' అనేది ముఖ్యమైన అంశం. ఒకవేళ నాటో, ఐరోపా సైన్యం రెండూ ఉంటే.. అప్పుడు పరిస్థితి గందరగోళంగా మారుతుంది. ఇది అత్యంత ప్రమాదకరం” అని నార్వేలో నిర్వహించిన ఓ భద్రతా సమావేశంలో కల్లాస్ వ్యాఖ్యానించారు.నార్వే ప్రధాని జోనాస్ సైతం యురోపియన్ ఆర్మీ అంశాన్ని వ్యతిరేకించారు. నాటో స్వతహాగా సంక్లిష్టమైనదని, అయినప్పటికీ.. పనిచేయగలదని తెలిపారు. అగ్రరాజ్యం మద్దతు లేకపోతే ఐరోపాకు రక్షణే లేదని ఇటీవల నాటో చీఫ్ మార్క్ రుట్టే హెచ్చరించిన విషయం తెలిసిందే.

బలూచీ ఆత్మాహుతి దాడిలో 50మంది మృతి

ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు పాల్గొన్నట్లు గుర్తింపు

ఇస్లామాబాద్(జనంసాక్షి): పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేథం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించా మన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నాయని.. అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.

రేబిస్ వ్యాక్సిన్ వికటించి పాప మృతి

విచారణ చేపడతామన్న ఆర్ఎంవో

కామారెడ్డి(జనంసాక్షి): యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వికటించి చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన కామారెడ్డిలో చోటుచేసుకున్నది. చిన్నారి మృతి ఘటనపై విచారణ చేపడుతామని ఆర్ఎంవో సంతోష్ తెలిపారు. ఉదయం 11.30 గంటలకు దవాఖాన నుంచి బయటికి వెళ్లారని, ప్రైవేట్ దవాఖానకు సుమారు 2.30 గంటలకు వెళ్లారని ఈ మధ్యలో ఏమి జరిగిందో విచారణ చేసిన తర్వాత చెప్పగలమని ఆయన పేర్కొన్నారు. రెండు డోస్‌లు వేసినప్పుడు పాప బాగానే ఉన్నదని, మూడో డోస్ వేసినప్పుడు కూడా బాగానే ఉన్నదని తెలిపారు. విచారణ తరువాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మండలం కొటాల్‌పల్లికి చెందిన అర్చన-రమేశ్ దంపతులు కామారెడ్డిలోని అయ్యప్ప నగర్‌కాలనీలో నివాసముంటున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. జనవరి 25న ఇంటి ఎదుట ఆడుకుంటుండగా రెండున్నరేండ్ల క్రితిక్ సారాను కుక్క కరిచింది. కుటుంబ సభ్యులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన తరలించగా, ఇంజెక్షన్ ఇచ్చారు. ఆదివారం మూడో డోస్ ఇప్పించడానికి చిన్నారిని జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. డోస్ తీసుకోగానే చిన్నారి అపస్మారక స్థితికి చేరగా, వెంటనే ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. దవాఖానలోని ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబీకులకు నచ్చజెప్పినా వినిపించుకోకుండా సుమారు రెండున్నర గంటలపాటు ఆందోళన చేశారు.

దలైలామాకు 'గ్రామీ' అవార్డు

తీవ్రంగా ఖండించిన చైనా

బీజింగ్(జనంసాక్షి): టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. ఆయన ఈ గుర్తింపును ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది.బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీటెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో దలైలామా ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90 ఏళ్ల వయసులో తొలి గ్రామీ అవార్డును అందుకుని అందరి దృష్టినీ ఆకర్షించారు. ఈ వ్యవహారంపై చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఓ మీడియా సమావేశంలో స్పందించారు. ఆయన పూర్తిగా ఆధ్యాత్మిక పరమైన వ్యక్తి కాదని ఆరోపించారు. మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని పేర్కొన్నారు. సంబంధిత పక్షాలు ఈ అవార్డును బీజింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ఒక సాధనంగా ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.ఈ అవార్డును వ్యక్తిగత విజయంగా చూడటం లేదని దలైలామా అన్నారు. “శాంతి, కరుణ, పర్యావరణంపై శ్రద్ధ, మానవత్వం అనేవి మానవాళి శ్రేయస్సుకు అవసరం. గ్రామీ గుర్తింపు ఈ సందేశాలను మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడుతుందని విశ్వసిస్తున్నాను” అని తెలిపారు.

తప్పుచేస్తే విచారణ జరపొద్దా?

బీఆర్ఎస్ నేతలు ప్రజల తిరస్కారానికి గురయ్యారని హితువు పలికారు. ప్రజలే తప్పు చేశారని చెబితే ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు గుర్తించి ప్రజాక్షేత్రం నుంచి తప్పుకుంటే గౌరవం నిలబడుతుందని, నేరాలు చేస్తాం. ప్రశ్నించవద్దని మీరెలా అంటారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం చేసి వేల కోట్లు, వందల ఎకరాలు సంపాదించారని ఆరోపించారు. నేరాలను విచారించవద్దని ఎక్కడా లేదని, గతంలో శిబూసోరెన్ విచారణ ఎదుర్కోలేదా? లాలూ, జయలలిత, యడియూరప్ప విచారణ ఎదుర్కోలేదా? ప్రశ్నించారు.

నాడు గాంధీ ప్రాణ త్యాగం చేయలేదా?

పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారని, ఆనాడు గాంధీజీ పదవులు త్యాగం చేసి దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు ఏం చేశారని, తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా? ప్రశ్నించారు. “తలుపులు బద్దలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా?, అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా?” అని నిలదీశారు. నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారని, రావి నారాయణరెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, పదవులు, వేల కోట్లు సంపాదించిన మీరు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడు అర్థం చేసుకోవాలని హితువు పలికారు. హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేదని అన్నారు. ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణమని నిలదీశారు. అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని వెల్లడించారు.

ఎవరిపైనా కక్షసాధింపు చర్యలుండవు

ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ , నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని విమర్శించారు. ఐటి , పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్(జనంసాక్షి): మేం గేట్లు ఓపెన్ చేస్తే బీఆర్ఎస్ పార్టీలో ఎవరూ మిగలరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డిని కాదని కేసీఆర్ దగ్గరికి వెళ్లే నేతలు ఎవరూ ఉండరని మంత్రి స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరికలు ఉంటాయని కేసీఆర్ అనడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్.. పదేళ్లలో కాంగ్రెస్ నేతలపై పెట్టిన అక్రమ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేద న్నారు. అక్రమంగా దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. తప్పు చేయకపోతే విచారణకు సహకరించాలి తప్ప.. భయపడటం ఎందుకని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎన్నో దుర్మార్గాలు జరిగాయన్నారు. అవన్నీ బయటపడాల్సి ఉందన్నారు.

పాడి కౌశిక్ రెడ్డిపై హెచ్ఆర్‌సీలో ఫిర్యాదు

మాటలతో మైనారిటీల పట్ల బీఆర్ఎస్ వైఖరి స్పష్టం అయిందని ఫహీం విమర్శించారు. కౌశిక్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని, మైనారిటీ పోలీస్ అధికారిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఇప్పటికీ స్పందించకపోవడం బాధాకరం అన్నారు. నేను ప్రశ్నిస్తే కేటీఆర్ నన్ను బ్లాక్ చేశాడని ఆరోపించారు. తిట్టడం, తర్వాత వచ్చి క్షమాపణలు చెప్పడం కౌశిక్ రెడ్డికి అలవాటేనని విమర్శించారు.

తాడిచర్ల-1 బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించాం: కిషన్‌రెడ్డి

సూచన చేసిందని చెప్పారు. ప్రత్యేక, తప్పని పరిస్థితిలోనే బొగ్గు మంత్రిత్వ శాఖ నేరుగా కేటాయించాలని ఉన్నత స్థాయి కమిటీ స్పష్టం చేసిందన్నారు. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తాడిచర్ల-2 గనులు ఇంకా ఎవరికీ కేటాయించలేదని సమాధానంలో పేర్కొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ విచారణకు పిలిస్తే వెళ్తా

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. విచారణ త్వరగా ముగిసి దోషులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ సీఎం కేసీఆర్ చెప్తారని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.“సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరికాదు. చట్టాలను అందరూ గౌరవించాలి.. సహకరించాలి. గుంట నక్కలతో కలిసి కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. నాతో పాటు నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయి. సిట్ అధికారులు విచారణకు పిలిస్తే వెళ్లి సహకరిస్తాను” అని కవిత అన్నారు.

మళ్లీ పాతరోజులు గుర్తుకొస్తున్నాయి

కిషన్‌రెడ్డి శాఖాపరమైన కమిటీ వేసి చేతులు దులిపేసుకున్నారు. ఈ వ్యవహారంలో సృజన్‌రెడ్డి కాల్ డేటా బయటకు తీస్తే అన్నీ బయటకు వస్తాయి. బీఆర్ఎస్ నిలదీస్తుంటే దృష్టి మరల్చేందుకు సిట్‌ల పేరిట విచారణలు చేస్తున్నారు. పైశాచిక ఆనందం కోసం కేసీఆర్‌ను అంతసేపు కూర్చోబెట్టారు. ప్రజలకు ఒక్కొక్కటి అర్థమవుతున్నాయి.

ఒక్కొక్కటి తేలిపోతున్నాయి

ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదట్నుంచీ చెబుతున్న అబదాలు ఒక్కొక్కటిగా తేలిపోతున్నాయి. మొదట వ్యాపారవేత్తలు, ఆ తర్వాత సినీ తారలు అన్నారు. ఇప్పుడు ఏమీ లేదని అంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా పాలనపై దృష్టి పెట్టాలి. ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ మాకేముందని కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. ఇవాళ రేవంత్ రెడ్డికి సమాచారం ఎలా వస్తుందో.. నాడు కేసీఆర్ ప్రభుత్వానికి కూడా అలాగే వచ్చింది. కాంగ్రెస్ పెద్దలు ఇకనైనా అసత్య ప్రచారం మానాలి. సజ్జనార్ జడ్జి కాదు.. ఆయన తీర్పు ఇస్తే ఎలా? అక్రమం అన్నది అభియోగం మాత్రమే.. తేల్చాల్సింది కోర్టులు. బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే జరుగుతుంది. పెద్ద సమావేశాలు, రోడ్ షోలు ఉండవు. మంచి ఫలితాలు సాధిస్తాం.

60 సార్లు దిల్లీ వెళ్లిన సీఎం సాధించిందేంటి?

కేంద్ర బడ్జెట్‌లో పేదలు, రైతు కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీని కుదించారు. ఎరువుల రాయితీ, ఆహార రాయితీతో పాటు స్వచ్ఛ భారత్‌కు నిధులు కూడా తగ్గించారు. వ్యాక్సిన్లు, బల్క్ డ్రగ్స్, ఫార్మాకు హైదరాబాద్ కేంద్రం అయితే.. బయో ఫార్మా తయారీకి రూ.పది వేల కోట్లు కేటాయించి తెలంగాణకు రూ.10 కూడా కేటాయించలేదు. దిల్లీకి 60 సార్లు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సాధించిందేంటి? రెండు పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి కలిగిన ప్రయోజనం సున్నా. తెలంగాణకు భాజపా ఇచ్చేది ఇదేనా?హై స్పీడ్ రైల్ కారిడార్ కేటాయించామని గొప్పగా చెబుతున్నారు. తెలంగాణ భౌగోళికంగా దేశానికి మధ్యలో ఉంది.. కారిడార్ హైదరాబాద్ మీదుగా వెళ్లక తప్పదు. ప్రత్యేకంగా ఇచ్చినట్లు చెప్పడం హాస్యాస్పదం” అని కేటీఆర్ అన్నారు.

జీరా రైస్‌లో గుట్కా ప్యాకెట్..

విద్యార్థుల ఆగ్రహం

నల్గొండ(జనంసాక్షి): విద్యార్థులు తినే భోజనంలో గుట్కా ప్యాకెట్ రావడం కలకలం రేపింది. ఈ ఘటన నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని బాయ్స్ హాస్టల్‌లో చోటుచేసుకుంది. విద్యార్థులకు వడ్డించిన జీరా రైస్‌లో గుట్కా ప్యాకెట్ వచ్చింది. దీంతో వంట గిన్నెలతో వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద విద్యార్థులు బైఠాయించి నిరసనకు దిగారు. గతంలో కూడా అన్నంలో క్రిమికీటకాలు వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా.. యూనివర్సిటీ సిబ్బంది పట్టించుకోవట్లేదన్నారు. ఈ ఘటనపై ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ స్పందించారు. విచారణ చేపట్టి.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

చైనా సైన్యం భారత సరిహద్దుల్లోకి చొరబడుతోంది

సూచించారు. మరోవైపు రాహుల్ మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో సభాకార్యకలాపాలకు అంతరాయం కలగడంతో లోక్‌సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

అవి నేను చెప్పిన మాటలు కావు: రాహుల్ గాంధీ

దేశ భద్రతకు సంబంధించిన అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తేందుకు ప్రభుత్వం అనుమతించడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనేవి తాను చెప్పే మాటలు కాదని.. స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాశారని అన్నారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందన్నారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నరవణే రాసిన పుస్తకం పబ్లిష్ అయితే ప్రభుత్వ నేతలు మన సైన్యాన్ని ఎలా నిరాశపరిచారనే విషయాలు ప్రజలు తెలుసుకుంటారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలన్నీ చెబుతాననే భయంతో తన ను మాట్లాడనీయకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు.

ప్రభుత్వం అతిగా స్పందించింది: శశిథరూర్

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై లోక్‌సభలో ప్రభుత్వ పక్షం అతిగా స్పందించిందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యానించారు. “రాహుల్ లేవనెత్తాలనుకున్న విషయం ప్రజలకు తెలిసిందే. ఆయన ఓ మ్యాగజైన్‌లో ప్రచురితమైన కథనం ఆధారంగా మాట్లాడారు. సంబంధిత పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని ప్రభుత్వం అభ్యంతరం చెప్పే బదులు.. ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సింది” అని అన్నారు.

ఎందుకు భయపడుతున్నారు?: ప్రియాంక గాంధీ

రాహుల్ గాంధీ మాట్లాడుతున్న మాటల్లో నిజం లేకపోతే, వాటికి సరైన ప్రామాణికత లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. పుస్తకంలోని ఒక్క లైన్ గురించి రాహుల్ ప్రస్తావించగానే అధికార పక్ష సభ్యులు అంత ఆగ్రహానికి గురవ్వాల్సిన అవసరం ఏముందన్నారు.

హార్వర్డ్‌లో చదువుకున్నా సీఎం రేవంత్‌రెడ్డి గుణం మార్చుకోలేదు

- తెలంగాణ సాధించిన కేసీఆర్ కూడా జాతిపితనే
- సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు సరికాదు
- చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు?:హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి): హార్వర్డ్‌లో చదువుకున్నా సీఎం రేవంత్‌రెడ్డి గుణం మార్చుకోలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రావి నారాయణరెడ్డి పురస్కార ప్రదాన కార్యక్రమంలో సీఎం చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు. హేట్ స్పీచ్ గురించి పుస్తకాలు అక్కర్లేదని, సీఎం ప్రసంగాలు వింటే చాలని అన్నారు. “కేసీఆర్‌పై తన అజీర్తిని, అక్కసును సీఎం మరోసారి బయటపెట్టారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే.. తెలంగాణ సాధించిన కేసీఆర్ కూడా జాతిపితనే. ప్రశ్నిస్తే, నిలదీస్తే, అరెస్టులు, కేసులతో అధికారంలో ఉన్న నాయకులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. రేవంత్‌రెడ్డికి ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా”అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు?

చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది

బైక్‌పై పడ్డ జేసీబీ వాహనం

- ఘటనలో బాలుడు దుర్మరణం

వికారాబాద్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : వికారాబాద్ జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. జేసీబీని తీసుకెళుతున్న ట్రక్కు.. బైక్‌పై బోల్తాపడిన ఘటనలో ఓ బాలుడు మరణించాడు. బాలుడి తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ధారూరు మండలం కొండాపూర్ కలాన్ నుంచి 8 ఏళ్ల రిత్విక్ తన తండ్రి లాలయ్యతో కలిసి బైక్‌పై వికారాబాద్ వెళుతున్నాడు. బైక్ వెనకాలే స్కూటీపై రిత్విక్ తల్లి మేఘన, చెల్లెలు ఫాలో అవుతున్నారు. వికారాబాద్ సమీపంలోని బుగ్గ రామేశ్వర ఆలయం మలుపులో ఊహించని విషాదం చోటుచేసుకుంది. జేసీబీని తీసుకెళుతున్న ట్రక్కు మలుపు వద్ద అదుపుతప్పి.. బైక్‌పై బోల్తా పడింది. దీంతో రిత్విక్ అక్కడికక్కడే చనిపోయాడు. లాలయ్య కాలు విరిగింది. స్కూటీపై వెళ్తున్న తల్లీకూతుళ్లకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే స్పందించి.. హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ట్రక్కు డ్రైవర్ తాగి ఉన్నాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిత్విక్ మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విస్తృత బందోబస్తు

- పట్టణ పరిధిలో పలు గ్రామాల్లో విస్తృత తనిఖీలు

మేడ్చెల్, ఫిబ్రవరి2 (జనంసాక్షి) : రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. యెల్లంపేట్, రావల్కోల్, రాజబొల్లారం తండా మున్సిపాలిటీ పరిధిలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దుండిగల్ పోలీస్ సిబ్బంది, జోనల్ ఫోర్స్‌తో కలిసి రావల్కోల్ గ్రామ పరిధిలో వాహనాల తనిఖీలు, ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు విజిబుల్ పోలిసింగ్ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కేసీ తండాలో విషాదం

- ఆడుకుంటూ వెళ్లి చెరువులో పడి ఇద్దరు బాలల మృతి

రంగారెడ్డి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : మహేశ్వరం మండల కేంద్రంలోని కేసీ తండాలో విషాదం చోటు చేసుకుంది. ఆడుకుంటున్న ఇద్దరు బాలురు కేసీ తండా సమీపంలోని కొత్వాల్ చెరువులో పడి ప్రాణాలు కోల్పోయారు. కేసీ తండాకు చెందిన జటావత్ రిషి, బద్రీనాథ్ అనే ఇద్దరు బాలురు ఆటలాడుకుంటూ చెరువు సమీపానికి వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయారు. వారి కుటుంబ సభ్యులు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన బృందం కొద్దిసేపటికే ఇద్దరి మృతదేహాలను వెలికితీసింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ దుర్ఘటనతో కేసీ తండా ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. చిన్నారుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాసరలో బిఎఫ్ఎస్ఐ మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్ ప్రారంభం

బాసర, ఫిబ్రవరి 02 (జనంసాక్షి) : రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్జీయూకేటీ), బాసరలో ప్రస్తుత ద్వితీయ సంవత్సర బి.టెక్ విద్యార్థుల కోసం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రారంభించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు. ఈ విద్యా సంవత్సరం మొదటి విడతలో మొత్తం 156 మంది విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో బిఎఫ్ఎస్ఐ రంగం ప్రాముఖ్యతను వివరించారు. ఈ మైనర్ డిగ్రీ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ కోర్ సబ్జెక్టులతో పాటు ఆర్థిక, విశ్లేషణాత్మక, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ కెరీరును మెరుగుపరుచుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

యూనివర్సిటీ ఓఎస్‌డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ, జాతీయ నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా, ఇండస్ట్రీ అవసరాలకు తగ్గట్టుగా ఇన్నోవేటివ్ అకడమిక్ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్ రూపకల్పనలో సహకరించిన బి.ఎఫ్.ఎస్.ఐ. సంస్థను, యూనివర్సిటీ సభ్యులను ఆయన అభినందించారు. బిఎఫ్ఎస్ఐ కన్సార్టియం నుండి విచ్చేసిన ప్రతినిధి విద్యార్థులకు ఓరియంటేషన్ ఇచ్చారు. ప్రోగ్రామ్ నిర్మాణం, నేర్చుకోబోయే అంశాలు, అసెస్‌మెంట్ ప్రక్రియ మరియు బిఎఫ్ఎస్ఐ రంగంలో ఉండే ఉపాధి అవకాశాల గురించి మాధురి వివరించారు. కన్సార్టియం తరపున సునీత, శిరీష ఈ కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారు. ఆర్జీయూకేటీ బాసరలో ఈ మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్‌కు కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ కె. మహేశ్ (అసోసియేట్ డీన్ ఇంజనీరింగ్) పాఠ్యప్రణాళిక, క్రెడిట్ నిర్మాణం మరియు అమలు ప్రణాళికను వివరించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో అసోసియేట్ డీన్ (అకడమిక్స్ అండ్ ప్లానింగ్) శేఖర్ శీలం, అసోసియేట్ డీన్ (సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్) డాక్టర్ ఎస్. విఠల్, డా.స్వాతి, జి.స్వప్నిల్, చరణ్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో వృత్తిపరమైన సంసిద్ధతను, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఆర్జీయూకేటీ బాసర చేస్తున్న నిరంతర కృషికి ఈ బిఎఫ్ఎస్ఐ మైనర్ డిగ్రీ లాంచ్ ఒక నిదర్శనం.

సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రయాణికుల ఆటోను ఢీకొన్న భారీ ట్రక్కు
- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు

సంగారెడ్డి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జహీరాబాద్-బీదర్ ప్రధాన రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే న్యాల్‌కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, చనిపోయిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మామిడిగి సమీపంలోని జహీరాబాద్-బీదర్ రహదారిపై ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో నిండిన ఆటోను ఎదురుగా వస్తున్న ఒక భారీ ట్రక్కు ఢీకొట్టింది. ఢీకొట్టిన ధాటికి ఆటో నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వీరిలో కమల (40) వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కాగా, అంబ్యానాయక్ (55) భోజ్యానాయక్ తండాకు చెందిన వ్యక్తి. ప్రమాద వార్త విని హుటాహుటీన ఘటనా స్థలానికి వచ్చిన మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విధి నిర్వహణకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్ కమల మృతి చెందడం ఆ గ్రామంలో విషాద ఛాయలు నింపింది. ప్రమాద సమయంలో ఆటోలో ఉన్న మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి జహీరాబాద్, బీదర్ ఆసుపత్రులకు తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో ట్రక్కు అదుపు తప్పి ఆటోపైకి దూసుకెళ్లినట్లు చెబుతున్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

- మాజీ వ్యవసాయ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి

హైదరాబాద్ (జనంసాక్షి) : దేశీ, సహజ విత్తనాలతో పండించే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రత్యేక కనీస మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని మాజీ వ్యవసాయ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. దేశీ విత్తనాల వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రతి మండలంలో విత్తన గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వాలే చొరవ తీసుకొని సీజీఆర్ వంటి పౌర సంస్థల కృషిని ప్రోత్సహించాలన్నారు. దేశీ విత్తనాల పై సోమవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన వర్క్ షాప్ లో 'విత్తన పండుగ' పోస్టర్ ని ఆవిష్కరిస్తున్న మాజీ వ్యవసాయ మంత్రి ఎన్.రఘువీరా రెడ్డి. చిత్రంలో వెంకటేశ్వరరావు (రైతునేస్తం), దొంతి నర్సింహారెడ్డి, కృష్ణప్రసాద్ (సహజ సమృద్ధ), లక్ష్మమ్మ (డీడీఎస్), లీలారెడ్డి, లక్ష్మారెడ్డి (సీజీఆర్), సమాచార చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వంతో కలిసి పనిచేస్తే మంచిది

- రాజ్యసభలో బీజేపీ ఎంపీ సదానందన్ మాస్టర్
- తన కృత్రి కాళ్ల నిరసన ఘటనపై సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ఏదైనా విషయంలో కేంద్రాన్ని గుడ్డిగా వ్యతిరేకించొద్దని భాజపా ఎంపీ సి.సదానందన్ మాస్టర్ ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన రాజ్యసభలో ఈమేరకు తొలి ప్రసంగం చేశారు. ఈ క్రమంలోనే తన రెండు కృత్రిమ కాళ్లను తీసి టేబుల్‌పై పెట్టి.. విపక్షాలను నిలదీయడం చర్చనీయాంశమైంది. ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న వారే.. 31 ఏళ్ల క్రితం కేరళలో నాపై దాడి చేశారు. ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. కొంతమంది పథకం ప్రకారం రోడ్డుపై నన్ను వెనుక నుంచి పట్టుకుని, నా కాళ్లను నరికేశారని సదానందన్ మాస్టర్ రాజ్యసభకు వివరించారు. అయితే, కృత్రిమ కాళ్లను ప్రదర్శించడాన్ని సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ తప్పుపట్టారు. ఇది నిబంధనల ఉల్లంఘనేనని 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవనెత్తారు. ఈ క్రమంలోనే బ్రిటాస్‌కు సదానందన్ బదులిస్తూ.. ప్రజాస్వామ్యం అంటే ఏంటో దేశానికి, ప్రజలకు చూపించాలను కుంటున్నాను. మీరు ఎప్పుడూ ప్రజాస్వామ్యం, సహనం, మానవత్వం గురించి మాట్లాడుతుంటారు. కానీ, మీ నిబద్ధత రాజకీయ హింసపై ఆధారపడి ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. అనంతరం ఆ కృత్రిమ కాళ్లను టేబుల్‌పై నుంచి తొలగించారు.

ఉద్యోగుల స్థిరచరాస్తుల వివరాలు సమర్పించండి

- యూపి సిఎం యోగి సంచలన నిర్ణయం

లక్నో, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆధిత్యనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగుల స్థిర,చర ఆస్తులు అంటే ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తరలించే వాహనాలు ఇతర ఆస్తులతో స్థిరాస్తులైన ఇళ్లు, స్థలాల వివరాలను అందించాలని సూచించారు. ఇందుకోసం మానవ్ సంపద పేరుతో ఓ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8,66,261 ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. డిసెంబర్ 31,2025 నుంచి జనవరి 31,2026 వరకు వారి ఆస్తుల వివరాల్ని పోర్టల్‌లో పొందుపరచాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువు లోపు ఆస్తుల వివరాలు అందించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చీఫ్ సెక్రటరీ ఎస్పీ గోయల్ పర్యవేక్షించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం యోగి ఆధిత్యనాథ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ ఆస్తులు ఇవేనంటూ సంబంధిత ఆస్తుల వివరాల్ని మానవ్ సంపద్ పోర్టల్‌లో ఆధాలతో సహా అప్‌లోడ్ చేశారు. వారిలో 68వేల మంది ఉద్యోగులు వారి వివరాల్ని ఇవ్వలేదు. ఉద్యోగుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన యూపీ సీఎం వారి జనవరి జీతాల్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆస్తుల వివరాలు ఇచ్చే వరకు జీతాలు ఇవ్వకూడదని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టం చేశారు. అంతేకాదు, ప్రమోషన్ల నిలిపివేయడం, వారిపై పెనాల్టీ విధిస్తామని హుకుం జారీ చేశారు.

మైనారిటీలకు 10 శాతం పదవులు కేటాయించాలి

- మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా

హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11 న జరుగనున్న 116 మున్సిపాలిటీ, 7 కార్పొరేషన్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన స్థానాల్లో మైనారిటీ వర్గాలవారికి 10 శాతం చైర్మన్, చైర్ పర్సన్ మరియు మేయర్ పదవులలో ఎన్నుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించాలని మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను కోరారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మైనారిటీ వర్గాలు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మైనారిటీలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దపీట వేశాయని గర్తు చేసారు. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా మైనారిటీలు రాజకీయంగా ఎదిగేందుకు తగుసహకారం అందించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్తున్నట్టు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు.

చెత్తకుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యం

కామారెడ్డి, ఫిబ్రవరి2 (జనంసాక్షి) : కామారెడ్డిలో దారుణం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తిని దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. పట్టణంలోని ఓ ప్రార్థనా మందిరం సమీపంలో ఉన్న చెత్తకుప్పలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ముక్కలు చేసి సంచిలో పెట్టి అక్కడ పడేశారు. కాళ్లు, మొండెం అందులో ఉన్నాయి. కనిపించని తల, చేతుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. దుండగులు ఎక్కడో హత్య చేసి మృతదేహం సగభాగాన్ని ఇక్కడ పడేసినట్లు అనుమానిస్తున్నారు.

భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

- అన్ని వార్డుల్లో గెలుపుకొరకు కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలి
- సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో సీపీఐ, సీపీఐ(యం)పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 30 వార్డులు ఎల్బీ నగర్, రెడ్డి కాలనీ, బానోత్ వీధి, సత్తార్ నగర్ కాలనీలల్లో సీపీఐ , సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ముఖ్య నాయకులు, ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, అందుకు కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తోందని తెలిపారు. భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ఇప్పటికే చేపట్టిన పలు కార్యక్రమాలను కొనసాగిస్తూ, మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు అత్యంత అవసరమని అన్నారు. ప్రజలకు మెరుగైన తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసినట్లయితే భూపాలపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన పదేళ్లు పాలించిన వాళ్లకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలకు సరైన నిధులు కేటాయించకపోవడం, అభివృద్ధి పనులను పూర్తిగా విస్మరించడం జరిగిందన్నారు. ఎన్నికలు వస్తే హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని గాలికి వదిలేయడం బీఆర్ఎస్‌కు అలవా టుగా మారిందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని పార్టీకి ఇప్పుడు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, మున్సిపాలిటీలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ మోసపూరిత రాజకీయాలను గుర్తించి, అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

ప్రజల వేదనకు కవితాస్వరం... కార్తీక రాజు 'అలికిడి'

కవిత్వం అనేది కేవలం పదాల అలంకారం కాదు. అది కాలాన్ని ప్రశ్నించే ఒక గళం, మౌనాన్ని చీల్చే ఒక అలికిడి. 'అలికిడి' సంపుటిలోని కవితలు కూడా అచ్చంగా అలాంటి స్వరాలే. కార్తీక రాజు కవిత్వం వ్యక్తిగత అనుభూతి నుంచి మొదలై, సామూహిక వేదన వరకూ విస్తరించే ప్రయాణం. వలస కళాకారుల అస్తిత్వ వేదన, ఇంద్రవెల్లి వంటి చారిత్రక మారణకాండల నెత్తుటి జ్ఞాపకాలు, కాకతీయుల వారసత్వంగా నిలిచిన చిహ్నాల గర్వం, స్త్రీలపై జరుగుతున్న లైంగిక హింస పై అగ్నిగర్భ ఆగ్రహం, ప్రజాపక్ష భావజాలం పై రాజ్య అణచివేతకు ఎదురుగా నిలిచే ధిక్కారం.... ఇవన్నీ ఈ కవిత్వంలో మనం చూడవచ్చు.

ఈ కవిత్వంలో కవి శిల్పసౌందర్యం కన్నా భావసత్యానికే ఎక్కువ విలువ ఇచ్చాడు. మెరుపులాంటి పదాల కంటే గుండెలను గుచ్చే ప్రశ్నలకే ప్రాధాన్యం ఇచ్చాడు. ఈ కవితా సంపుటి ద్వారా వినిపించే అలికిడి ఒక్క కవి గొంతుక మాత్రమే కాదు. అది ఈ కాలం కోరుకుంటున్న న్యాయం, గౌరవం, మానవత్వాల కోసం ఉబలాటపడుతున్న సమాజపు హృదయధ్వని.

'వలస మనుషుల జాతి' అనే కవితలోని కవిత్వ పాదాలు వలస జీవులైన కళాకారుల జీవితాన్ని కాలచక్రం, కాళ్ళచక్రాలు, సంచారం వంటి ప్రతీకల ద్వారా అత్యంత హృదయవేదకంగా చిత్రిస్తాయి. "కాళ్ళ చక్రాలతో తిరుగుతూనే ఉంటారు వాళ్ళు/ కాలచక్రం తిరుగుతున్న కొద్దీ" అనే పాదం వారి భౌతిక సంచారాన్ని కాలగమనంతో మేళవించి, వారి జీవితానికి స్థిరత్వం లేదని బలంగా చెబుతుంది. "సొంతూరంటూ లేదు/ ప్రతి ఊరూ వారిదే" అనే వాక్యం వారి అస్తిత్వ విరోధాభాసాన్ని స్పష్టంగా ఆవిష్కరిస్తే, "జనాభా లెక్కల్లో లేరు/ కానీ వాళ్ళ లెక్క ఎక్కువే" అన్న పాదం వారు వ్యవస్థకు కనబడని వారైనా సమాజాన్ని మోస్తున్నారని సూచిస్తుంది. కవి ఇక్కడ వలస కళాకారుల జాతిని రాజ్యంలో 'నీచజాతి'గా, 'క్రిమినల్ తెగ'గా ముద్ర వేసిన విధానాన్ని ప్రశ్నిస్తూ, వారిని నిజానికి సంస్కృతి, సంప్రదాయాల సారథులుగా ప్రతిష్టిస్తాడు. వృక్ష, జంతు జాతులకు ఉన్న సంరక్షణ చట్టాలు మనుషులైన ఈ జాతికి ఎందుకు లేవన్న ప్రశ్న ద్వారా కవి సమాజంలోని అమానవీయతను ఎత్తిచూపుతాడు. మొత్తంగా 'వలస మనుషుల జాతి' కవిత సామాజిక వాస్తవికతతో కూడిన ప్రతిఘటనాత్మక సాహిత్య ధోరణిలో నిలుస్తూ, అంచున పడేసిన వలస కళాకారుల అస్తిత్వం, ఆకలి, అవమానం, అంతరించిపోతున్న సంస్కృతిపై గట్టి ఆవేదనతో మాట్లాడుతుంది. కవి చెప్పదలుచుకున్నది ఒక్కటే.. ఈ జాతి పట్ల సమాజం, ప్రభుత్వం మేల్కొని, వారి కళలతో పాటు వారి జీవన హక్కును కూడా కాపాడాలి అని.

'నెత్తుటి జ్ఞాపకాల నేల' అనే కవితలో కవి ఇంద్రవెల్లి మారణకాండను వ్యక్తిగత అనుభూతి, సామూహిక జ్ఞాపకం రెండింటి సంగమంగా ఆవిష్కరిస్తాడు. చిన్ననాటి నుండి 'ఇంద్రవెల్లి' అనే మాట వినగానే ఇతరుల ముఖాల్లో వాలిపోయే తెలియని విషాదాన్ని ప్రస్తావిస్తూ, ఆ పేరు ఒక భౌగోళిక ప్రాంతం కంటే ముందే ఒక భయానక జ్ఞాపకంగా ఎలా ముద్రపడిందో కవి చూపిస్తాడు. "ఇంద్రవెల్లి కొండల్లో దండు పుట్టింది" అనే పాట ప్రస్తావన ద్వారా ప్రజాస్మృతిలో ఆ ఉద్యమం ఎలా జీవించిందో తెలియజేస్తాడు. చరిత్రను తెలుసుకున్న తర్వాత ఆ రక్తయుక్త ఉద్యమ గాథ కళ్లముందు తెరలాగా కదలాడిందన్న భావనను తెలుపుతాడు. సర్కారు అరాచకానికి అన్యం పుణ్యం ఎరుగని అడవి బిడ్డలు ఆహుతయ్యారని వర్ణిస్తూ, కవి స్పష్టంగా రాజ్యహింసను ప్రశ్నిస్తాడు. పచ్చని వనభూమి నెత్తుటితో తడిసి శ్మశానంగా మారిందంటూ చెప్పిన వాక్యం బలమైన ప్రతీకగా నిలుస్తుంది. కాలం ముందుకు దూసుకెళ్లినా తెలంగాణ ప్రజల గుండెల్లో ఇంద్రవెల్లి మర్చిపోలేని గాయంగా, పోరాట స్ఫూర్తిని నింపే గేయంగా మిగిలిందని చెప్పడం ద్వారా ఈ రచన స్మరణాత్మక-ప్రతిఘటనాత్మక సాహిత్యంగా నిలుస్తుంది. కవి చెప్పదలుచుకున్నది స్పష్టం. ఇంద్రవెల్లి కేవలం గతం కాదు, అది నిరంతరం మనల్ని ప్రశ్నించే నెత్తుటి జ్ఞాపకాల నేల. ఆ అమరుల త్యాగాన్ని గుర్తు పెట్టుకుని న్యాయమైన సమాజం కోసం పోరాడాల్సిన బాధ్యతను గుర్తుచేయడమే ఈ కవిత యొక్క ప్రధాన భావం.

'విశ్వకీర్తినొందిన చిహ్నాలు' అనే కవితలో కవి కాకతీయుల శిలాతోరణాలను చరిత్ర, గౌరవం, పోరాటస్ఫూర్తి కలిసిన మహత్తర ప్రతీకలుగా ఆవిష్కరిస్తాడు. 'కాకతీయులు', 'ఓరుగల్లు' అనే పదాలు వినగానే మనసు కాన్వాసుపై తక్షణం రూపుదిద్దుకునే శిలాతోరణాల చిత్రణ ద్వారా, అవి తెలంగాణ చారిత్రక చైతన్యంలో ఎంత లోతుగా నాటుకుపోయాయో కవి సూచిస్తాడు. యుద్ధఘోషలు, వీరుల రక్తధారలు, విజయధ్వానాల్ని చూసిన సాక్ష్యులుగా తోరణాలను మానవీకరించడం (personification) ఈ కవితలో ముఖ్యమైన శిల్ప లక్షణం. దుష్ట దండయాత్రలను, ప్రకృతి ప్రళయాలను అధిగమించాయని చెప్తూ, "రీవీగా నిలుచొని నినదిస్తున్నాయి" అన్న పాదం ద్వారా కవి తెలంగాణ చరిత్ర యొక్క అజేయత్వాన్ని ప్రతిబింబిస్తాడు. ఒకప్పుడు స్వయంభూ శివాలయానికి స్వాగత ద్వారాలుగా ఉన్నవి, నేడు తెలంగాణ రాజ్య రాజముద్రలుగా, పోరాట స్ఫూర్తిని నింపే సూత్రాలుగా మారాయని చెప్పడం ద్వారా గత-వర్తమానాల మధ్య సాంస్కృతిక నిరంతరతను బలంగా స్థాపిస్తాడు. ఈ కవిత సాంస్కృతిక గౌరవాన్ని, ప్రాంతీయ ఆత్మగౌరవాన్ని ప్రతిష్టించే చారిత్రక-దేశీయ సాహిత్య ధోరణిలో నిలుస్తూ, కాకతీయ వారసత్వం కేవలం రాతి నిర్మాణం కాదు, ప్రపంచానికి తెలంగాణ వైభవాన్ని చాటే చిహ్నమనే భావాన్ని స్పష్టంగా వ్యక్తపరుస్తుంది.

'అంగాలను తెగ్గోద్దాం పదండి' అనే కవిత ఆగ్రహం, ఆవేదన, ప్రతిఘటన కలిసిన తీవ్ర భావవ్యక్తీకరణగా నిలుస్తుంది. లాభం--నష్టం, సుఖం--దుఃఖం కూడా తెలియని పసిపాపల అమాయకత్వాన్ని మొదట స్పష్టంగా ప్రతిష్టించి, వారి మీద జరుగుతున్న లైంగిక హింస ఎంత అమానుషమైందో కవి బలంగా నిలదీయడం ఈ రచన యొక్క ప్రధాన శక్తి. ప్రశ్నల రూపంలో ("ఎందరు బలై ఉంటారిప్పటికి?", "లెక్క పెట్టారా?") సమాజపు నిర్లక్ష్యాన్ని, 'మనకు జరగలేదు కదా' అనే మానసికతను కవి తీవ్రంగా ప్రశ్నిస్తాడు. పాఠకుణ్ణి బలవంతంగా ఆ స్థితిలో నిలబెట్టి ఊహించుకో మని కోరడం ద్వారా ఈ కవిత కేవలం చదివే అనుభవంగా కాక, అనుభూతిగా మారుతుంది. అత్యాచారులను 'మగ పిశాచాలు', 'విషమృగాలు'గా వర్ణించడం ద్వారా కవి వారిని మానవత్వం లేని శక్తులుగా చిత్రిస్తాడు. అదే సమయంలో శిక్షల పట్ల ఉన్న కఠినమైన, అతి తీవ్ర రూపకాత్మక భాష కవి లోపల ఉడికే కోపాన్ని ప్రతిబింబిస్తుంది. కొవ్వొత్తుల ప్రదర్శనలు, మౌన నివాళులు వంటి ప్రతీకల పై వ్యంగ్య ప్రశ్నలతో ఈ కవిత నిరసనల వృథాతనాన్ని ఎత్తిచూపుతుంది. మొత్తం మీద ఈ రచన స్త్రీ వాద, ప్రతిఘటనాత్మక సాహిత్య ధోరణిలో నిలుస్తుంది. ఇందులో కవి చెప్పదలుచుకున్నది ఏంటంటే చట్టాలకే కాదు, సమాజపు చైతన్యానికి, నైతిక బాధ్యతకు పదునైన మేల్కొలుపు అవసరం. లేదంటే ఈ దేశపు 'సుందర పసిడి మొగ్గలు' చిదిమేయబడుతూనే ఉంటాయి.

'అంతులేని ఆరాటం' అనే కవితలో కవి తన సృజనాత్మక అసమర్థతలని స్వయంస్వీకారంతో ఒప్పుకుంటూనే, తన భావాల పట్ల ఉన్న

అచంచలమైన నిబద్ధతను గట్టిగా ప్రకటిస్తాడు. "దట్టమైన చిక్కటి తేనెతుట్టెల్లా భావావేశాలు" అనే ప్రతీక కవి మనసులో ఉవ్వెత్తున ఎగసే ఆలోచనల బరువును చక్కగా ఆవిష్కరిస్తుంది. రచనా విధానం తప్పా?, ఒప్పా? అన్న సందేహాన్ని పక్కనపెట్టి, భావం శ్రేయోవాదమైనప్పుడు విమర్శలు రాళ్ళలా పడినా, ప్రశంసలు పూలలా పడినా ఆగకుండా సాగుతానన్న ధైర్యోక్తి కవి ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. "స్వరపేటిక పగిలిపోయేంతగా పాడైనా" అనే పాదం ద్వారా కవి తన కవిత్వాన్ని శబ్దశుద్ధి కంటే భావస్పర్శకే అంకితం చేసినట్టు తెలుస్తుంది. మొత్తంగా ఈ కవిత స్వీయవిమర్శతో కూడిన అభ్యుదయ సాహిత్య ధోరణిలో నిలుస్తుంది. కవి చెప్పదలుచుకున్నది ఒక్కటే... పరిపూర్ణ కవిత్వం కన్నా గుండెలను కదిలించే నిజమైన భావమే ముఖ్యం, ఆ భావాన్ని పంచాలనే అంతులేని ఆరాటమే తన సృజనకు ప్రాణం.

'శాసనంగా ప్రకటిస్తున్నా' అనే కవిత ప్రజాపక్ష సాహిత్యానికి ఒక ధిక్కార స్వరంగా, అచంచలమైన ప్రతిఘటన ప్రకటనగా నిలుస్తుంది. 'పదునైన కలాలపై బందూకుల బలాలు', 'గళాలపై చురకత్తుల కవాతు' అన్న రూపకాల ద్వారా కవి రాజ్య అణచివేత స్వభావాన్ని స్పష్టంగా ఆవిష్కరిస్తూ, అలాంటి కాలంలో మౌనంగా ముడుచుకుని కూర్చోవడం అసాధ్యమని గట్టిగా ప్రకటిస్తాడు. "జైలు గోడల మధ్య ఖైదు చేసింది కేవలం దేహాలను మాత్రమే" అన్న పాదం శరీరం-భావజాలం మధ్య తేడాను బలంగా నిలబెట్టి, విప్లవ ఆలోచనలను కారాగారాలు కూడా బంధించలేవన్న సత్యాన్ని ప్రతిపాదిస్తుంది. భావజాలాన్ని అంటువ్యాధితో పోల్చడం ద్వారా దాని వ్యాప్తి శక్తిని, నిలుపలేని తనాన్ని కవి సమర్థంగా వ్యక్తపరుస్తాడు. ఖైదులో ఉన్న ఉద్యమకారులు వరవరరావు, సాయిబాబాలు 'బోధకులే' అంటూ, వారు మాటలతోనే కాదు తమ జీవిత స్థితిగతులతో 'నిర్భీతి' అనే పాఠాన్ని నేర్పుతున్నారని చెప్పడం ఈ కవితకు నైతిక ఎత్తును ఇస్తుంది. చివరగా "వాళ్ళ గుండెలే కాదు/ మా గుండెలూ కొట్టుకునేంత కాలం/ వాళ్ళ భావాలకు చావు లేదు" అనే శాసన వాక్యం ద్వారా ఈ కవిత వ్యక్తిగత మద్దతును దాటి సామూహిక ప్రతిజ్ఞగా మారుతుంది. మొత్తం మీద ఈ రచన విప్లవ--ప్రజాస్వామ్య సాహిత్య ధోరణిలో నిలుస్తుంది. ఇందులో కవి చెప్పదలుచుకున్నది స్పష్టం. అణచివేత ఎంత తీవ్రమైనా, ప్రజాపక్ష భావజాలం జీవించి ఉన్న గుండెలున్నంత వరకూ చావనిది. దాన్ని ప్రకటించడం కాదు, శాసనంగా నిలబెట్టడమే ఈ కవిత యొక్క అసలు ఉద్దేశ్యం.

'ఆమె' అనే కవితలో కవి స్త్రీని, అడవిని, జీవన మూలాన్ని ఒకే అవతారంగా మేళవించి, అద్భుతమైన రూపకాత్మక సౌందర్యంతో ఆవిష్కరిస్తాడు. విరగబూసిన మోదుగ పూల గుంపు, బంగారు పాపిటబిళ్ళ వంటి దృశ్యాలు అడవి యొక్క సహజ వైభవానికి ప్రతీకలుగా నిలుస్తాయి. "అమాయకత్వం తప్ప అరాచకత్వమెరుగని పసిపిల్లల్లాంటి మనుషుల ఆస్థానం" అన్న పాదం ద్వారా కవి అడవి మానవుల్ని ఎంత నిష్కపటంగా ఆశ్రయిస్తుందో చూపిస్తాడు. చినుకులొచ్చినప్పుడు ఆమె తానమాడుతుందన్న వర్ణనలో ప్రకృతి ఉల్లాసం, జీవ చైతన్యం స్పష్టంగా ప్రతిఫలిస్తాయి. తన తనువు మధ్య గంగను ప్రవహింపజేసుకుని వేల జీవరాశులకు ప్రాణశక్తినిచ్చే తల్లిగా అడవిని చిత్రించడం ద్వారా కవి సృష్టి-పోషణ లక్షణాలను స్త్రీత్వంతో మేళవిస్తాడు. "ఆమె ఓ ఆడబిడ్డ.. ఆమె ఓ తల్లి.. ఆమె ఓ ప్రేయసి.. ఆమె ఓ దేవత.. ఆమె అన్నీ..." అనే పునరుక్తి స్త్రీ యొక్క సర్వవ్యాప్త స్వరూపాన్ని హృదయానికి హత్తుకునేలా స్థాపిస్తుంది. చివరగా ఆమెను కంటిపాపలా కాపాడుకుంటేనే ఇంద్రధనుస్సులు పూయించి, ప్రాణవాయువుల్ని ప్రసాదించి, మన పిడికిట్లో ముద్దగా పెట్టగలదన్న భావన ద్వారా ఈ కవిత పర్యావరణ-స్త్రీవాద చైతన్యాన్ని వ్యక్తపరుస్తుంది. మొత్తంగా 'ఆమె' కవిత సౌందర్యవాదంతో పాటు బాధ్యతను బోధించే సాహిత్యంగా నిలుస్తుంది. ఇందులో కవి చెప్పదలుచుకున్నదొక్కటే... స్త్రీని, ప్రకృతిని గౌరవించి కాపాడుకున్నప్పుడే జీవితం సార్థకంగా వికసిస్తుంది.

ఈ కవితా సంపుటిలో ప్రతిధ్వనించే స్వరం చివరి పేజీతో ముగిసిపోదు. అది పాఠకుడి మనసులో కొనసాగుతూనే ఉంటుంది. కార్తీక రాజు కవిత్వం మనల్ని కేవలం భావోద్వేగానికి గురిచేయడం కోసం కాదు. మన చుట్టూ ఉన్న అన్యాయాలను గమనించమని, చరిత్రను మరిచిపోకుండా మోసుకెళ్ళమని, అణచివేయబడిన వారి పక్షాన నిలబడమని కోరుతుంది. వలస మనుషుల నుంచి ఉద్యమకారుల వరకూ, స్త్రీ నుంచి ప్రకృతి వరకూ, ఈ కవితలు అస్తిత్వం, గౌరవం, స్వేచ్ఛల కోసం సాగే నిరంతర పోరాటానికి సాహిత్య సాక్ష్యాలుగా నిలుస్తాయి. ఈ సంపుటి చదివిన తర్వాత మనం మునుపటిలానే ఉండలేం. ఏదో ఒక అలికిడి మనలో మొదలవుతుంది. ఆ అలికిడినే ఆలోచనగా, ఆలోచనను చర్యగా మలచగలిగిన రోజే ఈ కవిత్వానికి నిజమైన ముగింపు.

చక్కటి ఆలోచనాత్మకమైన ఈ కవితా సంపుటిని పాఠకులకు అందించిన కవి కార్తీక రాజు గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. సమాజాన్ని కదిలించే భావాలతో ప్రజాపక్ష సాహిత్యానికి బలమైన స్వరం జోడించిన ఈ రచన మరెన్నో సాహిత్య ప్రయాణాలకు ఆరంభమై, కవి నుంచి ఇంకా లోతైన, మరింత బలమైన, మెరుగైన సాహిత్యం వెలుగులోకి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

- గాజోజి శ్రీనివాస్
9948483560

తెలుగు వాడు

సీ॥
రోషమొచ్చినపుడు 'రుద్ర'తాండవ మూర్తి
మనసు మెత్తబడితె 'మంచుకొండ'
చెల్లెలికతగాడు చేదోడు వాదోడు
కన్నెపిల్లలకేమొ 'కలల రేడు'
తల్లిదండ్రుల మీద వల్లమాలిన ప్రేమ
గురువుపై గౌరవం నరనరాన
కంచుకంఠమువాడు, కవనమ్ములో 'దిట్ట'
కంతునికి సరి, వసంతుడేమొ!
భాష యొక్కటె గాని యాసలు యెన్నెన్నొ
వెటకారమాడితే వేటు వేయు
అంబరానికి చూడ అంచులుంటాయేమొ
అతిథి మర్యాదకు అవధి లేదు
ఆత్మగౌరవమందు ఆ 'సుయోధను' సాటి
కర్మనిరతి యందు 'ధర్మ రాజు'
భావసాంద్రత యందు భాషతీవ్రత యందు
తెలుగుకై పోరాడు 'తీవ్రవాది'
తే.గీ॥
చూడ చక్కని వంకీల జుట్టు వాడు
పొగరు, దర్పమ్ము యున్నట్టి 'పోట్లగిత్త'
ఆపదలయందాదుకొనెడి 'ఆత్మబంధు'
మేలు కోరెడి వారిలో 'మేనమామ'
"భారతీ యోషకు విభూష (నా) తెల్గు
భాష"
యంచు దెసలు దద్దరిల ఘోషించు వాడు
ఎవ్వడవ్వాడొ తెలియదా ఇంక కూడ
తెలుగు నభవీధి ధృవతార 'తెలుగువాడు'

రచన: సాయి ప్రసాద్
Joint Director Health (retired)
7569913871

కలిసి నడుద్దాం!

ఏ మతమైనాకానీయ్!
కాలదోషం పట్టింది!
ఒకనాడుమతం మనకు
మంచిచెడు చెప్పింది!
కొందరుఆలోచనాపరుల
సమాజహితం నాటి
మతం!
మతం ఇప్పుడెందుకు?
తగాదాలుపెట్టేందుకా?
ఎక్కడికితీసుకుపోతున్నారు
మధ్యయుగాల్లోకా!
మత కక్షలతో గాంధీజీని
అన్యాయంగాచంపారు!
భాయిభాయిఅన్నాడనేగా
ఇంత అమానుషం!
నాకు ఎనభైఏళ్ళు!
మతంతోనాకు పనిలేదు!
నీకు మాత్రం ఎందుకు?
వాడికి మాత్రం ఎందుకు?
మతాలయాలనుమనం
విద్యాలయాలుగామార్చేద్దాం!
ఎక్కడి మతం అక్కడే
గప్ చిప్-మౌన గాత్రం!
ఎవరిదేవుణ్ణి వాళ్లు
గుండెల్లో ఉంచుకోండి!
గుళ్ళల్లో మసీదుల్లో
మైకు లెందుకు?
దేవుడు అడిగాడా

ప్రచారం చెయ్యమని?
ఇదంతా పాత అలవాటు
మనిషిఅనాలోచితచర్య!
మతం స్థానంలో సైన్స్
వచ్చిశతాబ్దాలుగడిచింది
సమాజం ఆధునికమైంది
ప్రపంచం ఒకేఫార్ములా!
సైన్స్ తో దగ్గరయ్యాం!
అందరినీ కలుపుతోంది!
ప్రపంచం అరచేతిలో
ఇమిడిపోయింది నేడు!
మతం ఎక్స్ పైరీ
ఐంది!ఎక్సపైరీఐతేవాదంకదా!
రండి!అందరం కలిసి
సైన్స్ వైపు సాగుదాం!
మతాన్ని మరచి పోదాం
సైన్స్ తో కలిసినడుద్దాం!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

పెద్ద మార్పులు లేని జాగ్రత్తల బాటలో 2026-27 వార్షిక బడ్జెట్

భారతదేశం 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం సమర్పించిన వార్షిక జాతీయ బడ్జెట్ మొత్తం వ్యయం 53.5 లక్షల కోట్లు గా అంచనా వేయబడింది. ఈ మొత్తం వ్యయాన్ని వివిధ రంగాలకు క్రమబద్ధంగా కేటాయిస్తూ ఆర్థిక వృద్ధి, సామాజిక భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకుంది. వ్యవసాయ రంగానికి 2026-27 బడ్జెట్‌లో 1.85 లక్షల కోట్లు కేటాయించారు. ఈ నిధులు సాగునీటి ప్రాజెక్టులు, పంటల నిల్వ వ్యవస్థలు, రైతు సంక్షేమ పథకాలు, గ్రామీణ ఉపాధి కార్యక్రమాల విస్తరణకు వినియోగించాలనే లక్ష్యం కనిపిస్తుంది. వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ జనాభా ఆదాయ స్థిరత్వం పెరగాలనే ఉద్దేశంతో ఈ కేటాయింపులు రూపొందించబడ్డాయి.

గ్రామీణాభివృద్ధి రంగానికి 2.35 లక్షల కోట్లు కేటాయించారు. ఈ వ్యయం గ్రామీణ రహదారులు, నివాస పథకాలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాల కోసం వినియోగించబడనుంది. గ్రామీణ జీవన ప్రమాణాలు మెరుగుపడితే దేశ ఆర్థిక సమతుల్యత బలపడుతుందనే ఆలోచన దీనికి ఆధారం. మౌలిక వసతుల రంగానికి మూలధన వ్యయంగా 12.2 లక్షల కోట్లు కేటాయించారు. రహదారులు, రైలు మార్గాలు, పట్టణ రవాణా వ్యవస్థలు, విద్యుత్ పంపిణీ నెట్వర్క్ విస్తరణ ఈ నిధుల ప్రధాన లక్ష్యాలు. ఈ రంగానికి అధిక కేటాయింపు చేయడం ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయాలనే సంకల్పం స్పష్టంగా కనిపిస్తుంది.

రైల్వే రంగానికి ప్రత్యేకంగా 3.1 లక్షల కోట్లు కేటాయించారు. కొత్త రైలు మార్గాలు, వేగవంతమైన రైలు ప్రాజెక్టులు, సరుకు రవాణా సామర్థ్య విస్తరణ కోసం ఈ నిధులు వినియోగించనున్నారు. రవాణా ఖర్చులు తగ్గితే వ్యాపార కార్యకలాపాలు విస్తరిస్తాయనే ఆర్థిక లెక్కింపే దీనికి ఆధారం.

విద్య రంగానికి మొత్తం 1.25 లక్షల కోట్లు కేటాయించారు. పాఠశాల విద్యకు 78,000 కోట్లు ఖర్చు చేయనుండగా ఉన్నత విద్యకు 47,000 కోట్లు కేటాయించారు. విద్యా మౌలిక వసతులు, పరిశోధన సంస్థలు, విద్యార్థుల ఆర్థిక సహాయం ఈ రంగ వ్యయంలో ప్రధాన భాగాలుగా ఉన్నాయి.

ఆరోగ్య రంగానికి 98,000 కోట్లు కేటాయించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, గ్రామీణ వైద్య సేవల విస్తరణ, వైద్య సిబ్బంది శిక్షణ ఈ నిధుల ప్రధాన వినియోగ లక్ష్యాలు. ప్రజారోగ్య స్థితి మెరుగైతే ఉత్పాదక శక్తి పెరుగుతుందనే భావన దీనికి ఆధారం.

సామాజిక సంక్షేమ రంగానికి 4.1 లక్షల కోట్లు కేటాయించారు. మహిళలు, వృద్ధులు, వెనుకబడిన వర్గాల కోసం అమలవుతున్న పథకాల విస్తరణకు ఈ నిధులు ఉపయోగించనున్నారు. సామాజిక అసమానతలు తగ్గించాలనే ఉద్దేశం ఈ కేటాయింపుల్లో ప్రతిఫలిస్తుంది. చిన్న స్థాయి పారిశ్రామిక రంగానికి 22,000 కోట్లు కేటాయించారు. ఈ నిధులు రుణ సౌలభ్యం, వ్యాపార విస్తరణ, గ్రామీణ పారిశ్రామికీకరణ కోసం వినియోగించనున్నారు. ఉపాధి సృష్టిలో ఈ రంగం కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వ అంచనా.

రక్షణ రంగానికి 5.05 లక్షల కోట్లు కేటాయించారు. సైనిక ఆధునీకరణ, దేశీయ రక్షణ ఉత్పత్తి ప్రోత్సాహం, సాంకేతిక అభివృద్ధి ఈ వ్యయ లక్ష్యాలుగా ఉన్నాయి. దేశ భద్రతపై రాజీ లేని విధానాన్ని ఈ కేటాయింపులు స్పష్టంగా సూచిస్తున్నాయి.

మొత్తంగా పరిశీలిస్తే 2026-27 వార్షిక జాతీయ బడ్జెట్ రంగాల వారీగా సమతుల్య కేటాయింపులతో రూపొందించబడిన ఆర్థిక విధాన పత్రంగా కనిపిస్తుంది. అభివృద్ధి వ్యయం అధికంగా ఉండేలా ప్రణాళిక రూపొందించడం ద్వారా భవిష్యత్ తరాల కోసం స్థిరమైన ఆర్థిక పునాది వేయాలనే సంకల్పం ఇందులో ప్రతిఫలిస్తుంది.

ఈ బడ్జెట్ సమర్థంగా అమలైతే వ్యవసాయ ఆదాయం స్థిరత్వం, మౌలిక వసతుల విస్తరణ, ఉపాధి అవకాశాల పెరుగుదల, సామాజిక భద్రత బలోపేతం వంటి ఫలితాలు సాధ్యమవుతాయి. దీర్ఘకాలికంగా భారతదేశం ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఈ బడ్జెట్ ఒక దిశానిర్దేశకంగా నిలుస్తుందని పరిశీలనాత్మకంగా చెప్పవచ్చు.

2.2026-27 వార్షిక జాతీయ బడ్జెట్ ముగింపుగా పరిశీలించినప్పుడు ఇది కేవలం ప్రభుత్వ ఆదాయ వ్యయాల పత్రంగా కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే విధాన దిశానిర్దేశకంగా స్పష్టంగా కనిపిస్తుంది. ఈ బడ్జెట్ దేశంలోని పేద ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, ఉన్నత ఆదాయ వర్గాలు అన్నిటినీ సమతుల్యంగా దృష్టిలో పెట్టుకొని రూపొందించబడింది అనే విషయం దాని కేటాయింపులు, విధాన నిర్ణయాలను గమనిస్తే స్పష్టమవుతుంది.

సామాన్య ప్రజల పరంగా ఈ బడ్జెట్ ముఖ్యంగా ఉపాధి భద్రతపై ప్రభావం చూపుతుంది. మౌలిక వసతుల రంగానికి భారీ కేటాయింపులు చేయడం ద్వారా నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. గ్రామీణాభివృద్ధి పథకాల ద్వారా కూలీ పనులు, నివాస నిర్మాణాలు, త్రాగునీటి పథకాలు విస్తరించడంతో గ్రామీణ పేదలకు స్థిరమైన ఆదాయ మార్గాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ విధంగా ఉపాధి లభించడం వల్ల కుటుంబ ఖర్చులు నిర్వహించగల సామర్థ్యం పెరుగుతుంది.

మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ ప్రత్యక్షంగా ఖర్చు భారం తగ్గించే దిశగా ప్రభావం చూపుతుంది. విద్య రంగానికి నిధులు పెరగడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థల సామర్థ్యం మెరుగవుతుంది. దీనివల్ల ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన అవసరం కొంత తగ్గుతుంది. ఆరోగ్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రుల మౌలిక వసతులు మెరుగుపడితే మధ్యతరగతి కుటుంబాల వైద్య ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుంది. ఈ రెండు అంశాలు కుటుంబ బడ్జెట్‌పై ఉండే ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తాయి.

ఉన్నత ఆదాయ వర్గాలకు ఈ బడ్జెట్ పెట్టుబడి అవకాశాల విస్తరణ ద్వారా లాభం చేకూరుస్తుంది. మౌలిక వసతులు, పరిశ్రమలు, రవాణా రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇది దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తుంది. దీని ప్రభావం మొత్తం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. ఈ బడ్జెట్ యొక్క అత్యంత కీలక అంశం ద్రవ్యోల్బణ నియంత్రణకు సంబంధించిన దృష్టి. ద్రవ్యోల్బణం సామాన్య ప్రజలపై అత్యధిక భారం మోపే సమస్యగా ఉండటం వల్ల ప్రభుత్వం పలు పరోక్ష చర్యలను ఈ బడ్జెట్‌లో పొందుపరిచింది. వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెరగడం వల్ల ఆహార ఉత్పత్తి స్థిరంగా కొనసాగుతుంది. సరఫరా లోటు తగ్గితే ధరల పెరుగుదల నియంత్రణలోకి వస్తుంది. నిల్వ వ్యవస్థల అభివృద్ధి వల్ల పంటలు వృథా కాకుండా వినియోగదారులకు చేరతాయి.

రవాణా మౌలిక వసతుల అభివృద్ధి ద్రవ్యోల్బణ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. రహదారులు, రైలు మార్గాలు మెరుగుపడితే సరుకు రవాణా ఖర్చులు తగ్గుతాయి. రవాణా ఖర్చులు తగ్గినప్పుడు వస్తువుల ధరలు స్థిరంగా ఉంటాయి. ఇది ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలపై సానుకూల ప్రభావం చూపుతుంది.

గ్రామీణ ఉపాధి కార్యక్రమాల విస్తరణ కూడా ద్రవ్యోల్బణంపై పరోక్ష ప్రభావం చూపుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం పెరిగితే పట్టణాలపై వలస ఒత్తిడి తగ్గుతుంది. పట్టణాల్లో నివాసం, ఆహారం, రవాణా ఖర్చులు నియంత్రణలో ఉంటాయి. దీని ద్వారా పట్టణ ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంటుంది. ఆరోగ్య రంగంలో ప్రభుత్వ వ్యయం పెరగడం కూడా ద్రవ్యోల్బణ నియంత్రణకు సహకరిస్తుంది. వైద్య ఖర్చులు కుటుంబ ఆదాయంలో పెద్ద భాగాన్ని తీసుకుంటాయి. ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడితే ప్రజలు అధిక ఖర్చులు చేయాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది వినియోగ వ్యయాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

విద్య రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు దీర్ఘకాలికంగా ద్రవ్యోల్బణ నియంత్రణకు దోహదపడతాయి. నైపుణ్యాలు కలిగిన యువత ఉత్పాదకత పెరుగుతుంది. ఉత్పాదకత పెరిగితే వస్తువుల ఉత్పత్తి వ్యయం

ఐటీ కారిడార్‌లో మరో స్కైవాక్

● సైబరాబాద్ సిపి ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : హైదరాబాద్ విశ్వ నగరానికి మణిహారంలా అక్కడక్కడ తలుక్కుమంటున్న స్కైవాక్‌లు ఈ మధ్యకాలంలో ప్రజలను విశేషంగా అలరిస్తుండడంతోపాటు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుండడంతో వీటి ఏర్పాటు విషయంలో ప్రజలనుండి ఒత్తిడి పెరుగుతుంది. ఈ క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గం నుండి టీ హబ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో నూతన స్కైవాక్ ఏర్పాటుకు గట్టిబీజమే పడింది. ఈ నేపథ్యంలో సైపరపాత్ ఐటి కారిడార్ లో పాదచారుల భద్రతను మరింత మెరుగుపరిచే ప్రధాన లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా రాయదుర్గం మెట్రో స్టేషన్ నుండి టీ హబ్ వరకు తొలిదశ స్కైవాక్ నిర్మాణానికి చేపట్టనున్న చర్యలను సైబరాబాద్ పోలీస్ పాస్ డాక్టర్ ఎం రమేష్ ప్రత్యేక చొరవతో పలువురు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలనను నిర్వహించింది. ఈ స్కైవాక్ రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఐకియా ఫ్లైఓవర్, ఐఒసిఎల్ మీదుగా టీ హబ్ వరకు విస్తరించడానికి చర్యలు వేగంగా సాగుతున్నాయి. ఐటీ కంపెనీలు, కార్యాలయాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో

పాదచారుల రాకపోకలు ఎక్కువగా ఉంటుండడంతోపాటు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా తలెత్తుతూ తలనొప్పిగా తయారైన విషయం విధితమే. ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టడంతో పాటు క్రమ పద్ధతిలో ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే లక్ష్యంతో స్కైవాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. స్కైవాక్ ఏర్పాటయితే వాహనాల రాకపోకలు సజావుగా సాగడంతోపాటు పాదచారులు ప్రమాదాలు లేకుండా రహదారి దాటే వీలు కలగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ రద్దీ దాదాపు 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు స్పష్టమైన అంచనాకు వచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఎస్సిఎస్సి సహకారంతో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తొలి దశలో సుమారు 500 మీటర్ల పొడవు గల స్కైవాక్‌ను నిర్మించే అవకాశం ఉండగా టి హబ్ నుంచి మైండ్ స్పేస్ సి--గేట్ వరకు సుమారు 400 మీటర్ల పొడవైన అండర్‌పాస్ (టన్నెల్) నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఏఎల్ఎ) ద్వారా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజిఐఐసి) నుంచి ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపనున్నారు. భవిష్యత్తులో ఈ స్కైవాక్‌ను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా అధికారులు సమాలోచనలు విశ్వసనీయ సమాచారం. సైబరాబాద్ సిపి వెంట కూకట్‌పల్లి డిసిపి రితిరాజ్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి కుమార్, ట్రాఫిక్ ఏడిసిపి హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్సిఎస్సి సిఈవో నావెద్, రహేజా మైండ్ స్పేస్, సత్వ, దివ్యశ్రీ, ఫీనిక్స్ గ్రూప్ సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

బొమ్మ బొరుసు ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

మెదక్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుంపలకుంట గ్రామం, వాటర్ ట్యాంక్ సమీపంలో బొమ్మ బొరుసు ఆడుతున్న ఆరుగురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజాశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దుంపలకుంట గ్రామంలో బొమ్మ బొరుసు ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 6 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ. 4,054/- నగదు మరియు 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు తండ్రు పోచయ్య, పెద్దాపుట్టి లక్ష్మణ్, డప్పు అశోక్, ఉసికె లడ్డు, కోలా కళ్యాణ్, గళ్ల యెషోబుగా పోలీసులు గుర్తించారు. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి జూద కార్యకలాపాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

ఎన్నికల విధుల్లో పొరపాటు లేకుండా జాగ్రత్త వహించాలి

● మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

తాండూరు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ఎన్నికల విధుల్లో ఎక్కడ పొరపాటు లేకుండా ప్రెసిడింగ్ ఆఫీసర్స్ జాగ్రత్తలు తీసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన ప్రొసైడింగ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్యక్రమశీ లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బంది ముందుగా ప్రిపేర్ అయ్యి ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. శిక్షణలో ఇచ్చినటువంటి విషయాలను పాటించాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, టీ ఓ టీ లు మూసావీర్ సంతోష్, బసవరాజ్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణ

మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు శిక్షణకు వచ్చిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులను సమర్పించారు. నయా తాసిల్దార్ లలిత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ల ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు.

నర్సాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడటం ఖాయం

నర్సాపూర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : నర్సాపూర్ పట్టణం 7 వ వార్డుల్లో డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి లు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణం లో 15 వార్డుల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బీఫామ్ ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు రేపటిలోగా విత్ డ్రా చేసుకోవాలని పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తే కఠినంగా ఉంటదని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలలో వస్తున్న మార్పు, ఆలోచనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా తీసుకెళ్తాయని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని కచ్చితంగా నర్సాపూర్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండా రెపరెపర లాడడం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం , మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్, ఎర్రకుంట తండా సర్పంచ్ సురేష్ నాయక్, లింగాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్, ఇలియాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో పద్ధతి మార్చుకోని సిబ్బంది

● ఆస్పత్రికి అవార్డులు వచ్చినా తీరని పేషెంట్ల కష్టాలు
● అవార్డులు అలంకారమేనా...?
● రక్త పరీక్షల కోసం వచ్చి అలసిపోయి నెలవైన కూర్చున్న గర్భిణీలు
● 11 దాటితేనే రక్త పరీక్షలు
● పేరుకే సమయపాలన బోర్డు

కొండుర్గు ప్రభుత్వ ఆసుపత్రి గర్భిణుల అవస్థ

రక్త పరీక్షల కోసం లైన్లో గంటల తరబడి వెయిటింగ్

ఉదయం పదకొండున్నర అయినా తెరవని ల్యాబ్

కొండుర్గు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ఒకవైపు మెరుగైన వైద్యం, మరోవైపు జాతీయ స్థాయి గుర్తింపు.. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం రోగుల అవస్థలు వర్ణనాతీతం. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి తీరుపై లిప్రత్యేక కథనంలి పలుమార్లు ఉత్తమ సేవలందించినందుకు అవార్డులు అందుకున్న ఈ ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల కోసం కూడా రోగులు 12 గంటల వరకు నిరీక్షించాల్సి వస్తోంది. ల్యాబ్ టెక్నీషియన్ల ఆలస్యం వల్ల రోగుల ప్రాణాలు గాల్లో దీపంలా మారుతున్నాయి. ఆస్పత్రిలో మరుగుదొడ్లు (మూత్రశాలలు) లేకపోవడంతో గర్భిణీలు, మహిళా రోగులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అత్యవసర సమయంలో ఎక్కడికి వెళ్లాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్పత్రి సిబ్బందిలో సమయపాలన అన్నది మచ్చుకైనా కనిపించడం లేదు. ఉదయాన్నే చెకప్ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వస్తోంది. ఆరోగ్యం సహకరించకపోయినా, కూర్చోవడానికి సరైన వసతి లేక నిలబడే ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఇదే విషయంపై ప్రశ్నిస్తే.. ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ మరియు స్టాఫ్ నర్స్ మధ్య సమయపాలన విషయంలో బహిరంగంగానే వాగ్వాదం చోటుచేసుకోవడం

ఇక్కడి క్రమశిక్షణారాహిత్యానికి అద్దం పడుతోంది.

ప్రజల ఆవేదన

ఇన్ని సమస్యలు ఉన్నా, రోగులు ఫిర్యాదులు చేస్తున్నా ఉన్నతాధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు. ఆస్పత్రి పర్యవేక్షణ గాలికొదిలేశారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి, కొందుర్గు ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి

● జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి
● అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి రూ.38 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక సర్పంచి వీరేశలింగంతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నందిని నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్,పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : దావోస్ పర్యటన ముగించుకుని తెలంగాణకు తిరిగొచ్చిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సోమవారం తెల్లవారుజామున శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, టిపిసిసి ఎస్సీ చైర్మన్ జల్పల్లి నరేందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా నగరపాలక సంస్థ కార్యాలయం లోఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ ల ఉపసంహరణ పై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్‌ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర

ప్రతాప్,ట్రైనీ నోడల్ అధికారి డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి,సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

సిట్ నోటీస్‌కు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

మహేశ్వరం, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : కేసీఆర్‌కు ఇచ్చిన సిట్ నోటీస్‌కు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ అన్నారు.సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు.సీట్ విషయంలో చట్టం తన పని తాను చేస్తుందన్నారు .బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మహేశ్వరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవాదాయ,ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి లే

అవుట్ వేశారాని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మహేశ్వరం గ్రామంలో ఎటువంటి అభివృద్ధి చేశారో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం ప్రవేశ పెట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు.బీఆర్ఎస్ పార్టీ నేతలు నోటికి ఇష్టం వచ్చినట్లు పోలీసులపై విమర్శలు చేయడం బాధాకర విషయమన్నారు. రాబోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతామన్నారు.బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,మార్కెట్ కమిటీ డైరక్టర్లు ఏంఏ జావిద్,అల్లే భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘుపతి,గ్రామ శాఖ అధ్యక్షుడు లాజర్,నాయకులు ఇర్షద్,షేక్ హాజీ బాబా,శెట్టి అశోక్, గోల్కొండ సాంబయ్య,చందు,మహేందర్ ముదిరాజ్,మల్లేష్ ముదిరాజ్, మోతె యాదయ్య, ఆంజనేయులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డు అభివృద్ధికి బాటలు వేస్తా..

తాండూరు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ఆశీర్వదించండి 23వ వార్డు అభివృద్ధికి పాటుపడతానని బిఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నిక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని వాల్మీకి నగర్ 23వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 23వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ మాట్లాడుతూ ఆశీర్వదిస్తే వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. అమలు కానీ హామీలకు ప్రజలు మోసపోవద్దన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే వార్డు అభివృద్ధికి నోచుకుందని గుర్తు చేశారు. నమ్మించి మోసం చేసిన నాయకులను వార్డు ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
03 ఫిబ్రవరి 2026

కష్టపడిన కార్యకర్తలకే తగిన ప్రాధాన్యత

● ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్

వెల్దండ, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడానికి సైనికుల పనిచేసిన నాయకులకు,కార్యకర్తలకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో,పార్టీ,ప్రభుత్వ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించి గుర్తింపునిస్తామని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు.సోమవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనాక్షి నటరాజన్ కు ఘన స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తలతో సమావేశం అయ్యారు,ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను అభివృద్ధికి దూరం చేసే దిశగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా

నరేంద్రమోడీ కుట్రలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలనలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త,నాయకుడు కష్టపడి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో కష్టపడిన కార్యకర్తలకు,నాయకులకు ప్రభుత్వ,పార్టీ పదవుల్లో,పథకాలలో సముచిత న్యాయం జరగడం లేదని మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించిన ఆమె రాబోయే అభ్యున్నతి అంశాలలో ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సమన్వయ కర్త గంప వేణుగోపాల్, ఎన్ఎస్ యూఐ జాతీయ కార్యదర్శి అనులేఖ బోస,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్,కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి రెడ్డి,తక్కళ్ళపల్లి శేఖర్,ఎర్ర శ్రీను, కృష్ణ ముదిరాజ్, రాజశేఖర్, ముదిగొండ రమేష్, పుల్లయ్య, పురుషోత్తమచారి, హమీద్, వెంకటరెడ్డి, రషిద్, భరత్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో చదివితే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించొచ్చు

● డీఆర్డీఏ ఎజిఎమ్ఏమ్ ట్రైనర్ మహేశ్

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : 10వ తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో చదివితే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించగలరని డీఆర్డీఏ ఎజిఎమ్ఏమ్ ట్రైనర్ మహేశ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం గద్వాల మండలం పూడూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ ఎస్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల కోసం విద్యార్థుల విజయానికి దిక్సూచి ,సమయ పాలన ప్రేరణ అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ చదువుకు షెడ్యూల్ రూపొందించుకొని,దానికి కట్టుబడి ముందుకు సాగితే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు. అలాగే ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఏకాగ్రత ఉంటే విద్యార్థులు ఏ స్థాయికైనా చేరుకోగలరని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. పరీక్షల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో సమయ పాలన ఎంతో ముఖ్యమని,లక్ష్యాన్ని గోడపై రాసి ప్రతిరోజూ చూసుకుంటే అది విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. వైఫల్యం అనేది గమ్యం కాదని, విజయానికి దారి చూపే ఒక దశ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం రామన్న,వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారు లందరూ రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

రాయికోడు, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : ఖాతాదారులందరూ తమ తమ పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ రాయికోడు బ్రాంచ్ మేనేజర్ నరేష్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పై గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ సకాలంలో రెన్యువల్ చేసుకోవడం ద్వారా రైతులకు తక్కువ వడ్డీ పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. అనంతరం కళాకారులచే మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమైనటువంటి రీతిలో ఆన్లైన్ డిజిటల్ సేవల గురించి సామాజిక భద్రత పథకాల గురించి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం, అటల్ పింఛనా యోజన పథకం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త పై, పొదుపులపై మెజీషియన్ ఎం తేజ కుమార్ డప్పు ప్లేయర్ ఎం వేణు గ్రామస్తులకు,మహిళలకు,రైతులకు అర్థమైనటువంటి రీతిలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శారద భాయ్ బసవరాజు పాటిల్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ బ్యాంకు అధికారులు ఫీల్డ్ ఆఫీసర్ చరణ్, బ్యాంకు మిత్ర దుర్గయ్య, గ్రామస్తులు బీమన్న, మదయ్య స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, రాజేందర్, ఇందూర్ అంజయ్య, శంకర్, లక్ష్మయ్య, ప్రవీణ్, రైతులు,మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి గుర్తులు కేటాయించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయింపు పోటీ చేయు అభ్యర్థుల జాబితా ఫారం 7 ద్వారా ప్రకటించబడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రకటన ఎన్నికల గుర్తుల కేటాయింపు పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ పూర్తయిన వెంటనే రేపు మధ్యాహ్నం మూడు గంటల వరకుప్రదర్శించవలసి పోటీ చేయు అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకై ఫారం-7లు ఉపయోగించాలన్నారు. ఉపసంహరణ నోటీస్ ఫారం 5 ను అభ్యర్థి స్వయంగా గాని అభ్యర్థి గాని అభ్యర్థి సంతకంతో కూడిన అభ్యర్థి వ్రాతపూర్వకంగా అనువదించబడిన ప్రతిపాదకుడు లేదా ఎన్నికల ఏజెంట్ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి అభ్యర్థి గాని అభ్యర్థిచే రాతపూర్వకంగా అనుమతించబడినటువంటి ప్రతిపాదనను ఎన్నికల ఏజెంట్ రిటర్నింగ్ అధికారికి

సమర్పించాలని చెప్పారు అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం ఉపసంహరణ నోటీస్ సరి అయినదని అభ్యర్థి గుర్తింపు పట్ల ఆర్వో సంతృప్తి చెందినట్లయితే అట్టి అభ్యర్థి యొక్క ఉపసంహరణ నోటీసు పరిగణలోకి తీసుకోబడుతుందని వెల్లడించారు. ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి మున్సిపాలిటీకి సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌డీవో కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతికి సంబంధించిన ఫైళ్ళు, రిజిస్టర్లు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి సేవలు ప్రజలకు మరింత సులభంగా, ఉపయోగకరంగా ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు,ఏవో వెంకట్ రావు,ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

● ఆకునూర్ గ్రామ సర్పంచ్ కొమ్ము రవి

● రూ.50 లక్షలతో మహిళా సంఘం భవనానికి భూమి పూజ

చేర్యాల, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. సోమవారం 2వ వార్డు పరిధిలోని రామాలయం వద్ద ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ఐదు మహిళా సమాఖ్య భవనాలకు మంజూరైన రూ. 50 లక్షల వ్యయంలో నిర్మించే భవనాలకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వాటి నుండి మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం సమావేశాలు నిర్వహించుకోవడానికి భవనాలకు నిధులు మంజూరు కావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం మొదుదుల ఆంజనేయులు, పంచాయతీ రాజ్ ఏఈ దాసరి శివకుమార్, కొయ్యడ సందీప్, ఉప సర్పంచ్ కడారి

పల్లవి భాస్కర్, వార్డ్ సభ్యులు అందెలక్ష్మి కిష్టయ్య, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి. హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సవ్వ అంజయ్య, మంతపురి భాగ్య, సీసీ నర్సయ్య, వీఓఏ లు సూర్యకళ, కవిత, భవాణి,కర్ణాకర్, గ్రామ పెద్దలు అందె అశోక్,పల్లె కనకయ్య, తాటికొండ రాములు,ఉల్లేంగల దేవదాసు, ఆకుల శ్రీనివాస్, పెంటపర్తి రాజిరెడ్డి, జూపల్లి హరివర్ధన్, కూస కిష్టయ్య, పొడిశెట్టి శ్రీనివాస్, మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యేకు జననీరాజనం

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా,వనపర్తి పట్టణంలోని 13, 14, 17 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, తిలకం దిద్దుతూ, మంగళ హారతులు ఇస్తూ, దప్పు వాయిద్యాల మధ్యన, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చాక ,వనపర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నిరుపేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్స్ ముద్రణపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్ర మంలో నాలుగు మున్సి పాలిటీల కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజ్, శ్రీకాంత్, ఎన్నికల నోడల్ అధికారులు, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం నా ప్రాధాన్యత

● ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణే నా మొదటి ప్రాధాన్యతని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్యంతో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సోమవారం ఆసుపత్రిని సందర్శించి రోగులను పరామర్శించారు. ప్రతి వార్డుకు వెళ్లి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి అందుతున్న చికిత్సపై వైద్యులతో ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని, రోగులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ,

ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కౌన్సిలర్ చైతన్య చౌహాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

● హాజరైన అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి

ఊర్కొండ, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : ఉపాధి హామీ పథకంలో అవినీతి జరగకుండా, జరిగిన అవినీతిని వెలికి తీసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని అదనపు డీఆర్డీవో రాజేశ్వరి అన్నారు.మండలంలోని రైతు వేదికలో సోమవారం రోజు 2024-25 సంవత్సరపు సోషల్ ఆడిట్ ప్రజావేదిక సమావేశం అదనపు డిఆర్ డిఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం 2-2-2026 నుండి తేది 20-2-2026 వరకు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నందున అందరు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ల సమన్వయంతో త్రాగునీటి వనరులను గుర్తించడం, సమస్యలు ఉంటే పరిష్కార మార్గాలు ఏర్పాటు చేసుకొనుటకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, స్వామి(ఎస్ఆర్పి), కృష్ణారావు (క్యూసి), జంగయ్య (అంబుడ్స్మెన్), చంద్రశేఖర్(ఏపీడి), నర్సింహా(ఏపీ వో),మహేందర్(ఏఈ పి), ఆడిట్ టీం, పంచాయతీ కార్యదర్శులు, ఈ. సి.లు, టి. ఏ. లు, ఎఫ్. ఏ. లు, పాల్గొనడం జరిగింది.

బాల కార్మిక చట్టాల నిర్లక్ష్యంపై ఆపరేషన్ స్మైల్

● తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

తూప్రాన్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : బాల కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం ఇచ్చిన ఏమనుకో పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆపరేషన్ స్మైల్ ప్రత్యేక కార్యక్రమం తీసుకోనున్నట్లు తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. తూప్రాన్ డివిజన్ పరిశ్రమల్లో బాల కార్మికుల నియామకంపై కఠిన పర్యవేక్షణ, ఆపరేషన్ స్మైల్ పై ఆర్‌డిఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని వివిధ పరిశ్రమలు, వర్క్‌షాపులు మరియు ఇతర సంస్థల్లో బాల కార్మికులు పనిచేస్తున్నారా అనే అంశంపై ఈ రోజు ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు , గ్రామ పాలన ఆఫీసర్, సంబంధిత రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు. పరిశ్రమలలో బాల కార్మికత్వాన్ని గుర్తించడం, అనుమానాస్పద

ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం, గుర్తించిన కేసులపై వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం అందించడం చట్టపరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. బాల కార్మికత్వం నిర్మూలన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న అంశమని ఆర్‌డిఓ జయ చంద్రా రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని పరిశ్రమలను నిరంతరం పర్యవేక్షిస్తూ, బాల కార్మికులు కనిపించిన పక్షంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం చూపిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. "ఆపరేషన్ స్మైల్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా బాలల హక్కులను రక్షించడం ప్రతి అధికారి బాధ్యత అని తెలిపారు. అలాగే విద్యార్థులకు భవిష్యత్తులో అడ్మిషన్లు, స్కాలర్షిప్‌లు మరియు ప్రభుత్వ పథకాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు, డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్ల జారీపై (రెసిడెన్స్ సర్టిఫికెట్ , ఇన్కమ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ బర్త్ సర్టిఫికెట్లప ప్రత్యేక దృష్టి పెట్టవలసిందిగా పంచాయతీ అధికారులకు ఆదేశించారు.

వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- కుటుంబానికి సమయాన్ని కేటాయించాలి
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): పదవి విరమణ పొందిన పోలీసులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కుటుంబానికి సమయాన్ని కేటాయించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హాజరై రిటైర్డ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకతగా పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడిపి సంతృప్తికరమైన జీవితం గడపాలని సూచించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ పోలీసులు భూపాలపల్లి సివిల్ ఎస్సై మైసయ్య, భూపాలపల్లి స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ పాపయ్య, భూపాలపల్లి హెడ్ క్వార్టర్స్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శంకరయ్యలతో పాటు, వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి, వారి విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేడారం అభివృద్ధిలో సీతక్క కృషి ఎనలేనిది

- మేడారంను ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత సీతక్కదే...
- జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ మురుకుట్ల నరేందర్

మంగపేట ఫిబ్రవరి 02(జనంసాక్షి) : ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళగా సుప్రసిద్ధి చెందిన శ్రీ సమ్మక్క, సారలమ్మల వన దేవతల మేడారం జాతర. శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల ఆలయ పునర్నిర్మాణంలో మంత్రి సీతక్క కృషి ఎనలేనివి అని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్ అన్నారు. వందల ఏండ్ల చరిత్ర కలిగిన మేడారంను పూర్తిస్థాయిలో అభివృద్ధి పదంలో నిలిపేందుకు మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సుమారు 251 కోట్ల రూపాయల నిధులతో మరో కొన్ని వందల ఏళ్లు చరిత్రలో నిలిచే విధంగా శాశ్వత అభివృద్ధి పనులను అతి తక్కువ సమయంలోనే దగ్గర ఉండి పర్యవేక్షిస్తూ మేడారం జాతరను విజయవంతం చేశారు అని మంత్రి సీతక్క కృషిని కొనియాడారు. మేడారం జాతరకు వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జిల్లా అధికారులకు ఆదేశాలను జారీ చేస్తూ జాతర విజయానికి అహర్నిశలు కృషి చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ ల మహా జాతర విజయోత్సవంలో ఎనలేని కృషిచేసిన అధికార యంత్రాంగానికి హృదయపూర్వక ధన్యవాదాలు నరేందర్ తెలిపాడు.

నీతి అయోగ్ స్పెషలాఫీసర్ కిరణ్ రెడ్డి పర్యటన

గంగారం, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : గంగారం మండలం పర్యటించిన నీతి అయోగ్ సెంట్రల్ టీం సభ్యులు కిరణ్ రెడ్డి ఐఆర్ఎస్ ఢిల్లీ (సిపిఓ) మండలంలోని మహాదేవునిగూడెం గ్రామంలో మహిళా సంఘాలు కలిసి ఏర్పాటుచేసిన ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్‌ను పరిశీలించారు. ఇప్పపువ్వు తయారీకి అవసరమైన మిషనరీ గురించి మహిళలు చెప్పగా వారికి సంబంధించిన మిషనరీని అందిస్తామని తెలిపారు. అనంతరం పెద్దఎల్లాపురం గ్రామం నందు పామాయిల్ తోటను పరిశీలించి ఆ మొక్కల ఎదుగుదల గురించి సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు పామాయిల్ తోటలను రైతులు పెద్ద మొత్తంలో పెట్టాలని దీని ద్వారా రైతులకు ఆదాయం ఎక్కువగా వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీర శ్రీనివాస్ నాయక్ ఏడిఏ, ప్రియదర్శిని హెచ్ ఓ, హెచ్ శ్రీనాథ్ ఆస్పిరేషన్ బ్లాక్ లిజనింగ్ ఆఫీసర్, ఎమ్మార్వో బాలకిషన్,ఎంపీడీవో వైష్ణవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అటవీ అధికారుల పరిశీలన

- అటవీ సంరక్షణపై కీలక ఆదేశాలు

చింతలమానేపల్లి: ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : మండల పరిధిలోని కర్జవెల్లి రేంజ్ ను జిల్లా అటవీ శాఖ అధికారి నిరజ్ కుమార్ టిబ్రేవాల్ సోమవారం పరిశీలించారు.బాలాజీ అనుకోడ,గంగాపూర్,కర్జవేల్లి సెక్షన్లలోని నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు క్షేత్రస్థాయిలో పనులు నాణ్యతతో జరగాలని ఆదేశించారు. దిందా బండేపల్లి అటవీ ప్రాంతాల్లో అటవీ భూముల పునరుద్ధరణ ప్రక్రియను పరిశీలించిన అధికారులు, భూ ఆక్రమణల విషయంలో కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.దిందా ప్లాంటేషన్ వద్ద జరుగుతున్న సోలార్ పిన్నింగ్ పనులను పరిశీలించి, అడవుల రక్షణ కోసం నిరంతరం గస్తీ నిర్వహించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ అటవీ శాఖ డివిజనల్ అధికారి అప్పయ్య, కర్జవెల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి సుభాష్ సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముల్కనూర్ జాతర ఆదాయం రూ.8.67 లక్షలు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 02(జనంసాక్షి) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఉన్న శ్రీ సమ్మక్క,సారలమ్మ జాతర సందర్భంగా సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ కౌంటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం రూ.8,67,296 ఆదాయం లభించినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ కౌంటింగ్‌లో నోట్ల రూపంలో రూ.7,25,155, నాణేల రూపంలో రూ.1,29,161, చినిగిన నోట్లు రూ.4,000, తడిచిన నోట్లు రూ.8,980 వచ్చినట్లు తెలిపారు. మొత్తం మొత్తాన్ని లెక్కించగా ఎనిమిది లక్షల అరవై ఏడు వేల రెండు వందల తొంభై ఆరు రూపాయలు ఆదాయం లభించింది. అదేవిధంగా హుండీలో మిశ్రమ వెండి 249 గ్రాములు,మిశ్రమ బంగారం 390 మిల్లీగ్రాములు లభించినట్లు పేర్కొన్నారు. ఈ హుండీ కౌంటింగ్ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు డి.అనిల్, ఉత్సవ కమిటీ సభ్యులు,చైర్మన్, గ్రామ సర్పంచ్,స్థానిక ఎస్సై రాజు, వార్డు సభ్యులు,భక్తులు, పూజారులు,శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. హుండీ ద్వారా వచ్చిన నగదు మొత్తాన్ని గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్యలకు,అందరి సమక్షంలో అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కార్యనిర్వాహణ అధికారి పి.కిషన్ రావు పర్యవేక్షించారు.

జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం

- కేటీఆర్ నీ దురహంకారం తగ్గించుకో
- ప్రతిపక్షాలపై నిప్పులు జరిగిన మంత్రి సీతక్క..

ములుగు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ములుగు ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్కసారలమ్మ మహాజాతర ప్రతిష్టను దెబ్బతీసేలా కావాలనే కొంతమంది రాజకీయ పార్టీలు, కొన్ని మీడియా సంస్థలు, కొందరు స్వాములు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మేడారం జాతర నిర్వహణలో భాగంగా వారం రోజుల పాటు తాము 24 గంటలూ అక్కడే ఉండి పనిచేశామని, కోట్లాది మంది భక్తులు సుఖశాంతులతో దర్శనం చేసుకున్నారని తెలిపారు. జాతరను సక్సెస్ చేయడంలో సహకరించిన ములుగు జిల్లా మీడియా సోదరులకు, అధికారులు, పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గుడి నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచే ఆదివాసీ విశ్వాసాలకు వ్యతిరేకమని తప్పుడు ప్రచారాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదం, ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు.శుక్రవారం సాయంత్రం విఐపి వాహనాలు భారీగా రావడంతో కొంతసేపు ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని, అది బస్సులు లేకపోవడం వల్ల కాదని తెలిపారు.గత జాతరలతో పోలిస్తే ఈసారి ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని పేర్కొన్నారు. కొంతమంది విఐపిలు వందలాది మందితో,అనేక వాహనాలతో రావడం వల్లే ఇబ్బందులు తలెత్తాయన్నారు.వ్యక్తిగత భూముల్లో జరిగిన చిన్న వ్యాపారాలను కూడా దందాలుగా చిత్రీకరించడం కుట్రపూరితమని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమాలు చేస్తే తామే బాధ్యత వహిస్తామని స్పష్టం చేశారు. జాతరలో ప్రమాదాలు జరుగుతాయని, ప్రాణనష్టం జరుగుతుందని యూట్యూబ్‌లు, టీవీ ఛానళ్లలో చేసిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని అన్నారు.ఈసారి మాస్‌తో పాటు క్లాస్,సూపర్ క్లాస్ భక్తులు కూడా పెద్ద ఎత్తున రావడం కొందరికి జీర్ణించుకోలేక నెగటివ్ నరేటివ్‌ను సృష్టిస్తున్నారని విమర్శించారు.రాజకీయాలపై మాట్లాడితే మాట్లాడొచ్చుగానీ, దేవతలను, జాతరను కించపరచడం సహించబోమన్నారు. జాతరలో 13 వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు జిల్లా యంత్రాంగం సేవలందించిందని తెలిపారు. తాగునీటి ట్యాంకులు, చలివేంద్రాలు, టాయిలెట్లు, షెడ్లు, తల్లులు,పిల్లల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని వివరించారు. చిన్నచిన్న లోపాలు ఉంటే భవిష్యత్తులో సరిదిద్దుకుంటామని తెలిపారు. సమ్మక్క--సారలమ్మలు అన్ని కులాలు, అన్ని మతాలు నమ్మే ప్రకృతి దేవతలని, వారి కీర్తిని తగ్గించే కుట్రలను తక్షణమే మానుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ బాధ్యతని స్పష్టం చేశారు.

అమ్మవారిపేట జాతర హుండీ ఆదాయం రూ. 6,43,800

- హుండీలో అమెరికా, ఉగాండా డాలర్స్
- 262 గ్రాముల వెండి వస్తువులు
- వివరాలు వెల్లడించిన ఈవో ప్రసాద్

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 02 (జనంసాక్షి) : వరంగల్ నగర సమీపంలోని అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర లో భాగంగా భక్తులు కానుకల రూపంలో వేసిన హుండీలను సోమవారం శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో ప్రసాద్ వివరాలు వెల్లడించారు. సమ్మక్క సారక్క హుండీల ద్వారా 5 లక్షల 74 వేల 342 రూపాయలు వచ్చాయని, శ్రీ లక్ష్మీ మాత ఉండి ద్వారా 68,478 రూపాయలు, 2 అమెరికన్ డాలర్స్ 5 ఉగాండా డాలర్స్ వచ్చాయని (వీటి విలువ 980 రూపాయలు) మొత్తం 6 లక్షల43 వేల 800 వచ్చినట్లు ఈవో ప్రసాద్ పేర్కొన్నారు. అదేవిధంగా 262 గ్రాముల వెండి వస్తువులు వచ్చినట్లు కూడా తెలిపారు. చైర్మన్, ఆర్గనైజర్ వద్ద లక్ష 23 వేల 850 నగదు ఉంది జాతర చైర్మన్, ఆర్గనైజర్ల వద్ద నాయి బ్రాహ్మణులకు సంబంధించినవి 38వేల 850 రూపాయలు, వైన్స్ కు సంబంధించి నవి 40 వేల రూపాయలు, చికెన్ సెంటర్లకు సంబంధించినవి 30 వేల రూపాయలు, కొబ్బరి చిప్పలకు సంబంధించినవి 11 వేల రూపాయలు, లడ్డుకు సంబంధించినది 4వేల రూపాయలు మొత్తం 1 లక్ష 23 వేల 850 రూపాయలు ఉన్నట్లు ఈవో తెలిపారు. హుండీల ద్వారా వచ్చిన 6 లక్షల 43 వేల 800 తో పాటు 1 లక్ష 23వేల 850 మొత్తం 7 లక్షల 67 వేల 650 జాతర ద్వారా మొత్తం ఆదాయం వచ్చినట్లు పరిగణించాలి. అయితే ఇందులో 1 లక్ష 23వేల 850 రూపాయలు ఇంకా తమ వద్దకు రాలేదని చెప్పారు. ఇంకా చిల్లర వ్యాపారుల వద్ద తీసుకున్నటువంటి 2 వేల నుండి ఆ పైన వసూలు చేసిన డబ్బులు కూడా వారి వద్దనే ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా గత జాతరలో వచ్చిన వెండి బంగారానికి సంబంధించిన లెక్కలు చూపించకపోవడం, అసలు అవి ఉన్నాయా లేదా అనే అనుమానాలు కలుగు తున్నాయి. ఇక ఈ జాతరలో పెట్టిన ఖర్చుల విషయంలో పారదర్శకంగా అన్ని కరెక్టు అనిపిస్తేనే ఖర్చుపెట్టిన వారికి ఎండోమెంట్ డిసి దృష్టికి తీసుకెళ్లి చెక్కుల రూపంలో డబ్బులు ఇవ్వనున్నట్లు ఈవో ప్రసాద్ తెలిపారు. ఇదిలా ఉండగా హుండీ లెక్కిస్తున్న సమయంలో సభ్యుల మధ్య సమన్వయం లేక వాగ్వివదాలకు దిగినట్లు సమాచారం. జాతర కోసం కొందరు ముందస్తుగా ఖర్చుపెట్టిన డబ్బుల విషయంలో ఎలాంటి తప్పుడు లెక్కలు చూపించకుండా నిజాయితీగా చూపించాలని, అమ్మవార్లైన సమ్మక్క సారలమ్మ దేవతల కోసం భక్తులు వేసిన సొమ్మును నిజాయితీగానే తీసుకో వాలని, ఎలాంటి అనుమానాలకు తావియ్య కూడదని ప్రజలు, భక్తులు అభిప్రాయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఈవో కమల, జాతర చైర్మన్ కోదూరి బిక్షపతి, బైరి నాగరాజు, హరి, చింతా ప్రకాష్ ,ఆవునూరి రామ్మూర్తి, సంతోష్, రాజయ్య, భౌరిశెట్టి మల్లేశం శ్యామ్సుందర్ సంజీవ్ తో పాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

భార్యను చితకబాదుతూ కానిస్టేబుల్ వీరంగం

- మద్యం మత్తులో ఒంటి మీద బట్టలు లేవనే సోయి మరిచి ప్రవర్తన



మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : సమాజానికీ ఆదర్శంగా ఉండాల్సిన కానిస్టేబుల్ ,శాంతిభద్రతలు రక్షించవలసిన అతనే విచక్షణ మరిచి మద్యం మత్తులో ఒంటి మీద బట్టలు లేవనే సోయి లేని ఓ కానిస్టేబుల్ కట్టుకున్న భార్యను నడిరోడ్డుపై తీసుకువచ్చి కొడుతున్న ఫోటోలు జిల్లా వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. మంచిర్యాల జిల్లాకేంద్రంలోని రెడ్డి కాలనీలో నివాసముండే రవిప్రసాద్ అనే పోలీస్ కానిస్టేబుల్ ఒంటిపై బట్టలు లేకుండా అర్ధనగ్నంగా నడిరోడ్డుపై కట్టుకున్న భార్యను ఈడ్చుకొచ్చి, భార్య చేతిలో ఉన్న తన పసిపాప తన బిడ్డ ఏడుస్తున్నప్పటికీ అవేవి పట్టించుకోకుండా భార్యను నడిరోడ్డుపై చితకబాదడం పై స్థానికులను భయభ్రాం తులకు గురిచేశాయి. పీకలదాకా మద్యం సేవించి , అదే సమయంలో తన భార్యను ఇంటి నుంచి బయటకు లాగి తీసుకొచ్చి అమానుషంగా కొట్టడం, ఆమె పీకపై కాలు వేసి చంపేందుకు ప్రయత్నించడం పై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.చదువు సంస్కారం లేనివారు ఎక్కడైనా ఇలాంటి ఘటనలకు ప్రయత్నిస్తే ఒక రక్షక భటుడిగా మహిళలను రక్షించాల్సిన ఈ కానిస్టేబుల్ ఇలాంటి చర్యలకు పాల్పడడం పద్ధతి కాదని, ఇలాంటి చర్యలకు పాల్పడిన కానిస్టేబుల్ మూలంగా పోలీస్ వ్యవస్థపై నమ్మకం పోతుందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఇతడిపై చర్య తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అభ్యంతరాల పరిష్కారంలో నిబంధనలు పాటించాలి

- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ఫిబ్రవరి 2, (జనంసాక్షి) : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లపై అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హులైన అభ్యర్థుల జాబితా తయారు చేయాలని, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 క్రింద పట్టణంలో చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి, వచ్చే వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం చేపట్టిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై కళాజాతా

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామపంచాయతీ ప్రాంగణంలో సోమవారం సైబర్ మోసాల అప్రమత్తతపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు గాను నాబార్డ్ ఆర్థిక అక్షరాస్యత నిధుల సహకారంతో కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం గ్రామంలో వీర్నాల కృష్ణ బృందం ఆన్ లైన్ మోసాల పట్ల కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆబాల దుర్గమ్మ, ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ ప్రేమ్ కుమార్, బ్యాంకు మేనేజర్, బ్యాంకు మిత్ర, కళాకారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్

పోటీల్లో కానిస్టేబుల్ ప్రతిభ

మూడు బంగారు పథకాలను సాధించిన గుగులోతు వీరన్న...

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2026 పోటీలలో ఉప్పరపల్లి గ్రామ శివారు జీడిగడ్డ తండా గ్రామానికి చెందిన కానిస్టేబుల్ గుగులోతు వీరన్న అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ లో జరిగిన ఏడో అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో వీరన్న పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడు బంగారు పథకాలను సాధించాడు. లాంగ్ జంప్, త్రిబుల్ జంప్ లలో మూడు బంగారు పథకాలను సాధించినట్లు తెలిపాడు. సుబేదారి పోలీస్ స్టేషన్ లో సివిల్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ అథ్లెటిక్స్ లో రాణిస్తున్నట్లు తెలిపాడు. గతంలో రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో, పోలీసు క్రీడల్లో పాల్గొని అనేక పథకాలు సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, తండావాసులు, పోలీసు అధికారులు, తన తోటి పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వీరన్న అభినందించారు.

జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ప్రతిభ

మహదేవపూర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన మహదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎండి రిషా రెండవ స్థానములు నిలిచి 1500 రూపాయల ప్రైజ్ మనీ పొంది రాష్ట్రస్థాయిలో నిర్వహించబడే టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి స్పెషల్ టాలెంట్ టెస్టుల్లో ఎంపికైన విద్యార్థినికి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు డి సరితాదేవి, పి వసుధ ప్రియ, బి లీలారని జి పూర్ణిమ, అనూషా ఏం మధు, ఎండి హోలీపాషా, ఎండి షాహిదాబేగం, ఏం ఆంజనేయులు ఎండి అజ్మత్ పాషా విద్యార్థిని అభినందించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
03 ఫిబ్రవరి 2026

సర్పంచ్ పదవి కోసం కన్న కూతురినే కడతేర్చిన కసాయి తండ్రి..

ఎడపల్లి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ఆడ పిల్లలకు నాన్న అంటే ఎంతో ఇష్టంతో పాటు ఓ నమ్మకం. తల్లి కంటే ఆడపిల్ల నమ్మేది తండ్రి అనే విషయం జగమెరిగిన సత్యం. అయితే ఓ కసాయి తండ్రి మాత్రం తన సర్పంచ్ ఎన్నికకు అడ్డుగా వస్తుందని భావించి అనశుభం ఎరుగని ఆరేళ్ల తన కూతురిని చంపిన సంఘటనను పోలీసులు ఛేదించగా సోమవారం జిల్లా పోలీస్ కమీషనర్ కేసు వివరాలను వెల్లడించారు. ఇక ఆయన కథనం ప్రకారం మహారాష్ట్ర ముఖేడ్ తాలూకా కెరూర్ గ్రామానికి చెందిన కొండమంగలే పాండురంగ అతని భార్య ముగ్గురు పిల్లలతో కలిసి విరాట్ సలూన్ పేరుతో ముఖేడ్ లో మంగలి పని చేస్తూ జీవిస్తున్నాడు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కెరుర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేయాలనే ఉద్దేశంతో ప్రస్తుత సర్పంచ్ షిండే గణేష్ తో కలిసి ఎన్నికలలో పోటీ చేయాలంటే ముగ్గురు పిల్లలు ఉంటే అనర్హులు అవుతారని దానికి గాను ముగ్గురు పిల్లలలో బాబుని ఎవరికైనా దత్తత ఇవ్వాలని అనుకున్నారు. కానీ అప్పటికే అతని పేరు మీద బర్త్ సర్టిఫికేట్ ఉంది అని నిర్ధారించుకున్నారు. దీనికి గాను పూణే కార్పొరేషన్ ఆఫీసు వెళ్ళి

బర్త్ సర్టిఫికటే మార్చాలని ప్రయత్నం చేశారు కానీ బర్త్ సర్టిఫికటే మారదు అని తెలిసిన తరువాత ఇద్దరు కలిసి పథకం వేసి ముగ్గురు పిల్లలలో ఒకరిని చంపేసి తప్పి పోయినట్లు చెప్పలని అనుకున్నారు. అందులో బాగంగానే పెద్ద కూతురు ప్రాచీని అతని తండ్రి తన బైక్‌పై మాయ మాటలు చెప్పి నిజామాబాద్ తీసుకు వచ్చి మార్గ మద్యలో ణ-46/8 నిజాంసాగర్ కెనాల్, ఎడపల్లిలో బ్రతికి ఉండగానే కాలువలో తోసివేసినాడనీ వివరించారు. అయితే శివారులో గల D-46/8 నిజాంసాగర్ కెనాల్ లో గుర్తుతెలియని 6 సం,, ల చిన్నారి పాప మృతదేహం దొరికిందని గ్రామస్తుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి హుటాహుటిన ఏసిపి శ్రీనివాస్ బోధన్ ఆద్వర్యంలో పోలీస్ సిబ్బందిని 3టీములుగా చేసి పాప ఆచూకీ కోసం అన్నీ సోషల్ మీడియా మరియు ప్రింట్ మీడియా మరియు అన్నీ వాట్సాప్ గ్రూపులలో పాప ఆచూకీ కోసం పంపించారు. సుధీర్ PC-630 వాట్సాప్ స్టేటస్ ను అతని బందువులు అయిన ముఖేడ్ (మహారాష్ట్ర) గ్రామస్తులు చూసి అట్టి పాప ముఖేడ్ గ్రామానికి చెందిన ప్రాచి కొండమంగలే అని తెలిపినారు. దాంతో పోలీస్ టీం అట్టి గ్రామానికి వెళ్ళి మృతి చెందిన పాప అట్టి గ్రామానికి చెందినదే అని నిర్ధారణ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా కేసును ఛేదించినశీదుకు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ, రెంజల్ ఎస్ఐ కె చంద్రమోహన్, ఎఎస్ఐ బాబు రావు, పీసీ సుదీర్, శ్రీకాంత్ లను అభినందించడంతో పాటు నగదు పురస్కారాన్ని అందించారు.

ప్రజావాణికి 81 దరఖాస్తులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని 25 వ నెంబర్ లో అర్జీదారుల నుండి కలెక్టరేట్ సయీద్ అహ్మద్ మస్రూర్, ఏఓ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై 81 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, ఆర్. స్వప్న, సూపరింటెండెంట్ సి-సెక్షన్, వి. అనిల్, సూపరింటెండెంట్ ఎఫ్-సెక్షన్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ 14 క్రికెట్ స్టేట్ టీంకు ప్రసన్నకుమార్ ఎంపిక గర్వకారణం

- **అకాడమీ ప్రధాన కోచ్ చరణ్ తేజ**

భద్రాచలం, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) నిర్వహించిన అండర్ 14 స్టేట్స్ సెలక్షన్స్ లో భద్రాచలం చేతన క్రికెటర్ అకాడమీ కి చెందిన ప్రసన్న కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 స్టేట్ టీం కి సెలెక్ట్ అయ్యారని తెలిపేందుకు గర్వంగా ఉందని చేతన క్రికెట్ అకాడమీ ప్రధాన కోచ్ కుప్పాల చరణ్ తేజ అన్నారు. ఈ సందర్భంగా అకాడమీ బాధ్యులు మాట్లాడుతూ వైజాగ్ లో జరగబోయే సౌత్ ఇండియా అండర్ 14 టోర్నమెంట్ లో ప్రసన్న కుమార్ పాల్గొననున్నారని, ప్రసన్న కుమార్ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణంలో తనలో ఉన్న ప్రతిభను చేతన క్రికెట్ అకాడమీ ప్రధాన కోచ్ కుప్పాల చరణ్ తేజ గుర్తించి తనకు అన్నివిధాల ఆర్థిక సాయం అందించి, తనకు కావాల్సిన క్రీడా పరికరాలు సమకూర్చి, తన క్యాంపు లోనే ఉచిత కోచింగ్ అందిస్తూ.. ప్రసన్నకుమార్ ని హెచ్సీఏ స్టేట్ టీం కి సెలెక్ట్ కావటానికి కోచ్ చరణ్ తేజ ముఖ్య పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు పెద్దలు ప్రశంసలు అందజేశారని తెలిపారు.

నేడే షబ్ ఏ బరాత్

- **ఏర్పాట్లు పూర్తి చేసిన ఈద్గా కమిటీ**

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : షబ్ ఏ బరాత్ సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని స్థానిక మక్కా మసీదులో ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, ఎండి ఇలియాస్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3న షబ్ ఏ బరాత్ పురస్కరించుకొని మంగళవారం రాత్రి ముస్లిం సోదరులు జాగారం నిర్వహిస్తారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ముఫ్తి, ఖతీబ్ ఏ ఈదెన్ ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి విచ్చేయుచున్నారని వారి ప్రత్యేక ప్రసంగం ఉంటుందన్నారు. అనంతరం అర్ధరాత్రి దువా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజా ఉండేవారి కోసం మక్కా మస్జీద్ లో సహర్ కా ఇంతెజామ్ నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జాఫర్ ఖాన్, ఖుద్రతుల్లాహ్, యండి షబ్బీర్, ఇలియాస్ బాబా, ఖైసర్, అఫ్రోజ్, ముజీబ్, సయ్యద్ అజీజ్, ఖాజా మైనొద్దీన్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, అజ్మత్, హమీద్, షకీల్, ఖాజ, షఫిఉల్లా, మంజూర్, బారీ, జాకీర్, ఇస్మాయిల్, నజీర్ తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

సుస్థిర అభివృద్ధే ముఖ్యం

- **పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి**

కొడంగల్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్‌లో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం (వెట్ ల్యాండ్స్ డే) సందర్భంగా కళాశాల వృక్ష మరియు జంతు శాస్త్ర విభాగాలు, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "ప్రపంచ పర్యావరణ సంక్షోభం - ఒక పరిష్కార మార్గం" అను అంశంపై నిర్వహించిన స్వాగతోపన్యాసానికి ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, పర్యావరణం అనునవి ఒక నాణేనికి రెండు వైపుల వంటివి అని, అడవులు, భౌగోళిక వనరుల అసమతుల్య వినియోగం వల్ల జీవ వైవిధ్య వినాశనం, వాతావరణ మార్పులు, ఓజోన్ పొర క్షీణత, ఎడారీకరణ, రేడియో ధార్మిక ప్రభావాలు వంటి ఏన్నో దుష్ప్రభావాలు కలుగుతున్నాయని సమతుల్యతతో కూడిన అభివృద్ధి ఒక్కటే దీనికి పరిష్కారమన్నారు. చిత్తడి నేలలు పర్యావరణ పరంగా ఎంతో విలువైనవని, అవి ఎన్నో జీవరాశులకు ఆశ్రయమిస్తాయని, కానీ అవి నేడు అనేక ఒత్తిడులకు గురవుతున్నాయని వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించి ఐక్య రాజ్య సమితి సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐక్యూఎసి కోఆర్డినేటర్ టి. రాంబాబు, జంతుశాస్త్ర అధ్యాపకులు రమేష్, హరిప్రియ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్వాల్ చెరువులో పడి ఇద్దరు విద్యార్థులు మృతి

- **కేసితాండలో విషాదఛాయలు..**

మహేశ్వరం, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేసీతండాలోని కొత్వాల్ చెరువులో ఇద్దరు విద్యార్థులు చెరువులో పడి మృతి చెందారు.సోమవారం మహేశ్వరం మండలం కేసితండాలో విషాద ఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కేసితండాకు చెందిన రిషి(7),బద్రినాథ్(8) అనే ఇద్దరు విద్యార్థులు మరో బాలుడితో కలిసి ఆదివారం మధ్యాహ్న సమయంలో కొత్వాల్ చెరువు దగ్గరకు ఆడుకోవడానికి వెళ్లారు.ఆడుకునే క్రమంలో రిషి, బద్రినాథ్ ఇద్దరు విద్యార్థులు చెరువులో మునిగిపోయారు.ఈ ఘటనను గమనించిన మరో బాలుడు భయంతో అక్కడి నుంచి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపాడు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు మహేశ్వరం పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో కొత్వాల్ చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో ఇద్దరి విద్యార్థుల మృతదేహాలను చెరువులో నుండి బయటకు తీశారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనతో కేసి తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరమర్శించారు.

మొండి గౌరెల్లిలోని రైతులందరికీ న్యాయం జరిగేలా కృషి

- **మొండి గౌరెల్లి సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి**

యాచారం, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : త్వరలోనే అధికారులు అందరినీ కలిసి గ్రామంలోని రైతులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని సర్పంచ్ కొలన్ రమాదేవి అన్నారు. మొండిగౌరెల్లిలో సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో పాల్గొన్న ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు చేపడుతున్న పనుల వివరాలు ప్రజలకు వివరించారు. పలువురు ప్రజలు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులు దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే వాటిని పరిష్కరించేలా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చిన 19, 68, 127 అసైన్మెంట్ భూముల సర్వే నెంబర్లతోపాటు ఇతర సర్వే నెంబర్లు భూముల విషయమై అధికారులు గ్రామస్తులను రైతులను పక్కదోవ పట్టిస్తున్నారని గ్రామస్తులు సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయమై సర్పంచ్ మాట్లాడుతూ.. అసైన్డ్ భూములను సేకరణ పై ఇంతకుముందే పాలకవర్గంతో తీర్మానం చేశామని, త్వరలోనే గ్రామస్తులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి విషయాన్ని తహసిల్దార్, ఆర్డిఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామసభలో ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాటలు కాదు చేతల ప్రభుత్వం కాంగ్రెస్

- **తాండూరును ఆదర్శపట్టణంగా తీర్చిదిద్దేదుకు కృషి**
- **పట్టణ ప్రజలకు కాగ్నానది మంచినీటిని అందిస్తాం**
- **మున్సిపల్ పీఠం పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం**
- **మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం పక్కా**
- **కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

తాండూరు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను అధిక మెజార్టీతో ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అండదండలతో తాండూరు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు సుమారు 25 నుండి 30 వార్డులలో గెలుపు ఖాయమన్నారు. రాజకీయ అనుభవం ఉన్న మరియు యువకులను ఎన్నికల బరిలో దించామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని అందులో మహిళలకే అధిక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. పట్టణ అబివృద్ధి కి సుమారు రూ.700 కోట్ల అభివృద్ధిపనులకు ప్రతిపాదన పంపామని, ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు .మునుముందు అభివృద్ధి పరుగులు పెట్టిస్తామన్నారు.పట్టణంలోనికి భారీ వాహనాలు రాకుండా బైపాస్ రోడ్డు పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. రానున్న వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని కాగ్న నది స్వచ్ఛమైన మంచినీటిని పట్టణ ప్రజలకు అందిస్తామని వెల్లడించారు.మాటలతో కాదు చేతులతో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్లు అత్యధిక స్థానంలో గెలవడం పక్కా అని వెల్లడించారు.అదేవిధంగా మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం ఖాయమన్నారు.కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు పట్టం కడితే మున్సిపల్ 75సంవత్సరాల వేడుకలు జరుపుకుందామాని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సీపీ సమీక్ష

- **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సభా ప్రాంగణ పరిశీలన**

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రోజు చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ సభా ప్రాంగణం, హెలిపాడ్, పార్కింగ్ స్థలాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

బారికేడ్ల ఏర్పాటు

సభా ప్రాంగణ మ్యాప్ ఆధారంగా భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, బారికేడ్ల నిర్మాణ శైలిని సీపీ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బారికేడ్ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

డ్రోన్ నిఘా

సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, భౌగోళిక పరిస్థితులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వివరించారు.

ట్రాఫిక్, పార్కింగ్

సభకు వచ్చే వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

భద్రత

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా

చర్యలు తీసుకుంటున్నామని సీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

తాండూర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అశీర్వదిం చాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సాయిపూర్ లో 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చైతన్య ప్రశాంత్, పదో వార్డు అభ్యర్థి అల్లాపూర్ శ్రీకాంత్, 12వ వార్డు అభ్యర్థి మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున ఓట్లు అభ్యర్థించారు. వార్డుల లో ప్రతి ఒక్కరిని పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజా సమస్యలను పరిష్కరించే అభ్యర్థిని ఎన్నుకోవాలని అన్నారు. వార్డుల సముల అభివృద్ధికి కంకణ బద్దులమై ఉన్నామని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఆద్వర్యం లో సోమవారం పూర్తి చేశారు.2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లాలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అదనపు కలెక్టర్లు ఎన్నికల అధికారి మధుమోహన్, అదనపు కలెక్టర్ విక్టర్లి పర్యవేక్షణలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించడం జరిగింది.కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు ప్రిసైడింగ్ అధికారులు పి ఓ లు,సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఏపీవో లు,ఇతర పోలింగ్ అధికారులు ఓ పి ఓ లు లను ర్యాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించారు.పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 4వ తేదీన నాలుగు మున్సిపాలిటీలలో నిర్వహించబడతాయని, అలాగే పోలింగ్ సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ 10వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాల దేశాయిపేట.కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏఎంసి గోడౌన్ ఎస్పీ కార్యాలయం సమీపంలో బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎల్లారెడ్డి ఎంపిడిఓ కార్యాలయం శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ ఎన్నికల నిర్వహణకు పిఓ లు :239,ఎపిఒ లు :239,ఓ పి ఓ లు :645 మొత్తం 1195 మంది పోలింగ్



సిబ్బంది, అదనంగా 1398 మంది రిజర్వ్ సిబ్బంది లను నియమించినట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రఘునందన్ సిపిఓ, శివకుమార్ ఎస్ ఓ, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పసిడి మరింత పతనం

మరింత దిగొచ్చిన ధరలు

న్యూఢిల్లీ:బంగారం, వెండి కొనాలనుకునే వారికి గుడ్‌న్యూస్. వీటి ధరలు మరింత దిగొచ్చాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో శుక్రవారం భారీగా పతనమైన ఈ లోహాల ధరలు.. సోమవారం మరింత దిగువకు చేరాయి. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో బంగారం ఔన్సు మరో 6 శాతం క్షీణించి 4,538 డాలర్లకు చేరగా.. వెండి ఔన్సు 74 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు తగ్గుముఖం పట్టాయి.హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర రూ.1.48 లక్షల వద్ద కొనసాగుతుండగా.. వెండి రూ.2.48 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల బంగారం రూ.1.80 లక్షలకు, వెండి దాదాపు రూ.4 లక్షలకు చేరిన సంగతి తెలిసిందే. గరిష్ఠ ధరలతో పోలిస్తే చాలావరకు వీటి ధరలు దిగి వచ్చాయి. బంగారం, వెండి కొనుగోలు ప్రణాళిక ఉన్నవారికి ఇటీవల ధరలు షాకివ్వగా.. తాజాగా వీటి ధరలు తగ్గుముఖం పట్టడం అలాంటివారికి ఊరట కలిగించే అంశం.కమొడిటీల ట్రేడింగ్ జరిగే మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఓఅచీ)లో 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.1,39,446 వద్ద కొనసాగుతోంది. దాదాపు 6 శాతం మేర పతనమైంది. కిలో వెండి మార్చి కాంట్రాక్టు ధర ఏకంగా 14.55 శాతం క్షీణించి రూ.2.27 లక్షల వద్ద కొనసాగుతోంది.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా జెరోమ్ పావెల్ స్థానంలో కెవిన్ వార్ష్ పేరును ట్రంప్ ప్రతిపాదించడంపై మదుపర్లు ప్రతికూలంగా స్పందించడంతో వీటి ధరల్లో కరెక్షన్ జరిగింది. ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలోపేతం కావడంతో వీటి ధరలు దిగి వస్తున్నాయి.రాకెట్ వేగంతో దూసుకెళ్లిన ఈ రెండు లోహాల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇంకో కారణం. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఎప్పుడూ లేనివిధంగా బంగారం ఔన్సు 5,600 డాలర్లు, వెండి 122 డాలర్లకు చేరిన సంగతి తెలిసిందే.మరోవైపు ఇరాన్‌తో డీల్ ఉంటుందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలు ఇవ్వడంతో భౌగోళిక అనిశ్చితులు తగ్గుముఖం పట్టొచ్చన్న అంచనాలు తోడయ్యాయి. దీనివల్ల కూడా ఈ రెండు లోహాల ధరలు దిగి వస్తున్నాయని అనలిస్టులు పేర్కొంటున్నారు.

పసిడి బాండ్ల నిబంధనల్లోనూ మార్పులు

పెట్టుబడి కోసం బంగారాన్ని లోహం రూపంలో కొనడానికి బదులు, సార్వభౌమ పసిడి బాండ్లు (ఎస్‌జీబీ)గా కొనుగోలు చేసుకోమని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. వీటి మెచ్యూరిటీపై వచ్చే మొత్తానికి పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు కూడా. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనల్లో మార్పులొస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నుంచి నేరుగా కొనుగోలు చేసి, మెచ్యూరిటీ గడువు తీరే వరకు ఉంచుకునే వారికి మాత్రమే, మెచ్యూరిటీపై పన్ను మినహాయింపు లభిస్తుంది. 2026-27 పన్ను ఏడాది, తదుపరి కాలంలో ఇది వర్తిస్తుంది. అంటే ఈ బాండ్లను మధ్యలో కొనుగోలు చేసిన వారికి, మెచ్యూరిటీ సమయంలో పన్ను మినహాయింపు లభించదు. వారు కొనుగోలు చేసిన ధర, అమ్మిన ధర మధ్య వ్యత్యాసంపై మూలధన లాభాల పన్ను చెల్లించాల్సి వస్తుంది.

ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు..

దూసుకెళ్లిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. బడ్జెట్‌లో పన్నుపోటుతో నిన్నటి స్పెషల్‌లో భారీ నష్టాలు మూటగట్టుకున్న సూచీలు.. బడ్జెట్‌లోని ఇతర అంశాలపై మదుపర్లు దృష్టి సారించడంతో నేడు దూసుకెళ్లాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమై ఓ మోస్తరు శ్రేణి లాభాల్లో కదలాడిన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో మదుపర్లు సంపద ఒక్కరోజులోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.455 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కును అందుకుంది.సెన్సెక్స్ ఉదయం 80,555.68 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,722.94) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,732.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 943.52 పాయింట్ల లాభంతో 81,666.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 252.95 పాయింట్ల లాభంతో 25,088.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.50గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ట్రెంట్, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,680 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బయోఫార్మా శక్తి

న్యూఢిల్లీ:దేశాన్ని బయోఫార్మా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'బయోఫార్మా శక్తి' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురానుంది. దీని కింద ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆర్థికమంత్రి పేర్కొన్నారు. 1,000 క్లినికల్ ట్రయల్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌ఓ)ను పటిష్ఠపరుస్తారు. వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించేలా దేశంలో 5 మెడికల్ హబ్‌లను ఏర్పాటు చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. వీటిని వైద్య చికిత్సలు, పరిశోధన, వైద్య విద్యలకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతారు. ఈ హబ్‌లు ఏర్పాటు చేసే రాష్ట్రాలకు సహకారం అందించనున్నారు. మొత్తంగా కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖకు బడ్జెట్‌లో రూ.1.06 లక్షల కోట్లు కేటాయించగా.. గత ఏడాదితో పోలిస్తే ఇది 10 శాతం ఎక్కువ.

మినహాయింపు పెంచలేదు.. శ్లాబులు సవరించలేదు

కేంద్ర బడ్జెట్‌లో పన్ను శ్లాబులలో మార్పులుంటాయని, మరో కొత్త పన్ను విధానం వస్తుందని ఊహాగానాలొచ్చాయి. వరసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్.. పన్ను రేట్లను సవరించకుండా, స్థిరంగా కొనసాగించేందుకే మొగ్గు చూపారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం అమల్లోకి వస్తుందన్నారు. కొత్త, పాత పన్ను విధానంలో కానీ, శ్లాబుల విషయం గురించి ప్రస్తావించలేదు. ప్రత్యక్ష పన్నులకు సంబంధించి కొన్ని మార్పులను తీసుకొచ్చారు.పన్ను చెల్లింపుదారులు తమ విదేశీ ఆస్తులను వెల్లడించేందుకు వీలుగా కేంద్రం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. విద్యార్థులు, టెక్ నిపుణులు, విదేశాల నుంచి తిరిగొచ్చిన ప్రవాస భారతీయుల కోసం 6 నెలల పాటు 'ఫారిన్ అసెట్ డిస్‌క్లోజర్ స్కీమ్' అందుబాటులో ఉంటుంది. ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలులో వెసులుబాటు కల్పిస్తూ గడువును పెంచారు. రివైజ్డ్, అప్‌డేటెడ్ ఐటీ రిటర్నుల దాఖలు గడువును డిసెంబరు 31 నుంచి మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. ఐటీఆర్-1, ఐటీఆర్-2 దాఖలు చేసే వ్యక్తులు జులై 31 వరకూ తమ రిటర్నులు దాఖలు చేయొచ్చు. రీ-అసెస్మెంట్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాతా పన్ను చెల్లింపుదారులు అదనంగా 10 శాతం పన్ను చెల్లించి 'అప్‌డేటెడ్ రిటర్న్' దాఖలు చేయడానికి అనుమతినిచ్చారు. ఇలా చేసిన తర్వాత అప్‌డేటెడ్ రిటర్న్ ఆధారంగానే రీ-అసెస్మెంట్ జరుగుతుంది.

ఆరు దశాబ్దాల నాటి సంక్లిష్ట ఆదాయపు పన్ను నిబంధనలకు కాలం చెల్లనుంది. ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో, ఆదాయపు పన్ను కొత్త చట్టం-2025, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. సామాన్య పౌరులూ సులభంగా అర్థం చేసుకుని, అమలు చేసేలా కొత్త నిబంధనలు, ఫారాలను రూపొందించినట్లు ఆమె తెలిపారు. కొత్త పన్ను చట్టంలో పన్ను రేట్లలో ఎలాంటి మార్పులు లేవు. పాత చట్టంలోని వందల సెక్షన్లను కుదించి, 536 సెక్షన్లకు పరిమితం చేశారు.గడువు ముగిశాక ఐటీ రిటర్నులు దాఖలు చేసినప్పటికీ, ఎలాంటి రుసుములు లేకుండా టీడీఎస్ రిఫండును క్లెయిం చేసుకునే వెసులుబాటును ఈ కొత్త చట్టం కల్పించనుంది. ఇకపై 'ఫైనాన్షియల్ ఇయర్' (ఎఫ్‌వై), అసెస్మెంట్ ఇయర్ (ఏవై) అనే గందరగోళానికి తావుండదు. దాని స్థానంలో నేరుగా 'ట్యాక్స్ ఇయర్' విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఆదాయం ఆర్జించిన ఆర్థిక సంవత్సరానికే పన్ను లెక్కలు ఉంటాయి.సామాన్యులూ సులభంగా ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు వీలుగా, కొత్తగా రూపొందించిన ఇన్‌కంట్యాక్స్ రిటర్నుల ఫారాలను త్వరలోనే నోటిఫై చేయనున్నారు.



ఎన్నికల రాష్ట్రాలపై ప్రేమ

న్యూఢిల్లీ:త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు ఊహించినంత భారీ స్థాయిలో బడ్జెట్ కేటాయింపుల్లేకపోయినా వాటికి ప్రయోజనం కల్పించే పలు ప్రతిపాదనలున్నాయి. ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళలు.. అరుదైన ఖనిజాలు, రైళ్లు, సరకు రవాణా కారిడార్ల ద్వారా ప్రయోజనం పొందనున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల పెంపునకు, పర్యాటకానికి ప్రోత్సాహం ద్వారా లబ్ధి కలగనుంది. గత 3 సార్లుగా పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ గెలుస్తూ వస్తోంది. ఈసారి భాజపా ఈ రాష్ట్రంపై ఆశలు పెట్టుకుంది. అందుకే బడ్జెట్‌లో తూర్పు తీర పారిశ్రామిక కారిడార్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇది దుర్గాపుర్‌ను అనుసంధానిస్తుంది. అంతేకాకుండా బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్‌లలో 5 పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.గుజరాత్‌లోని సూరత్ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని డాంకునీ వరకూ సరకు రవాణా కారిడార్‌ను మంత్రి ప్రకటించారు. ఇది రెండు రాష్ట్రాలను నేరుగా అనుసంధానం చేయనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన 7 హైస్పీడ్ రైలు కారిడార్లలో ఒక దానిని ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని సిలీగుడీకి మధ్య కేటాయించారు. అస్సాం:బౌద్ధ సర్క్యూట్ అభివృద్ధిలో అస్సాంను కేంద్రం భాగస్వామిని చేసింది. ఈ పథకంలో భాగంగా ఆలయాలు, స్మారకాల వంటి వాటిని అభివృద్ధి చేయనుంది.

తమిళనాడు, కేరళ:బడ్జెట్‌లో అతి పెద్ద ప్రకటన అరుదైన ఖనిజాల కారిడార్లు. వీటిని తమిళనాడు, కేరళ, ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్‌లకు కేటాయించారు. తమిళనాడు, కేరళల్లో ఉనికి కోసం భాజపా పోరాడుతోంది. తాజాగా ఈ రెండు రాష్ట్రాలకు కేంద్రం ప్రాధాన్యమిచ్చింది.హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు మధ్య రెండు హైస్పీడ్ కారిడార్లను కేంద్రం ప్రకటించింది. తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్న పులికాట్ సరస్సు వెంట పక్షుల విహార కేంద్రాన్ని, దాన్ని చూసేందుకు కారిడార్ ఏర్పాటు.తూత్తుకూడి జిల్లాలోని ఆదిచనల్లూర్‌లో పురాతత్వ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రపంచ స్థాయి ట్రెక్కింగ్, హైకింగ్ కేంద్రంగా పొదిగై మలయ్ అభివృద్ధి.

విదేశీ ప్రయాణాలు, చదువులకు టీసీఎస్ ఊరట విదేశీ పర్యటనలకు వెళ్లేవారికి, ఇతర దేశాల్లో చదువుకునే పిల్లలకు నిధులు పంపే తల్లిదండ్రులకు కేంద్ర బడ్జెట్ ఊరటనిచ్చింది. విదేశీ ప్రయాణాలతో పాటు విద్య, వైద్య అవసరాల కోసం వినియోగించే మొత్తాలపై 'లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీం (ఎల్ఆర్ఎస్) కింద వసూలు చేసే మూలం వద్ద పన్ను (టీసీఎస్) శాతాన్ని తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు.విద్య, వైద్యం: విదేశాల్లో చదువుకోవడానికి లేదా వైద్య చికిత్స కోసం రూ.10 లక్షలకు మించి పంపిస్తే, ప్రస్తుతం 5% టీసీఎస్ వసూలు చేస్తున్నారు. దీనిని 2 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రభుత్వం ప్రతిపాదించింది. విదేశీ పర్యటనలకు వెళ్లే వారు టూర్ ప్యాకేజీ మాట్లాడుకుంటే రూ.10 లక్షల వరకు 5%, అంతకు మించితే 20% టీసీఎస్ పడుతోంది. ఇకపై ప్యాకేజీ ఎంత అనే పరిమితితో సంబంధం లేకుండా, అన్ని విదేశీ టూర్ ప్యాకేజీలపై టీసీఎస్‌ను 2% చేశారు. విదేశీ నిధుల బదిలీలో విద్య, వైద్యం మినహా ఇతర అవసరాల కోసం పంపే నిధులపై పాత రేటు 20% టీసీఎస్ యథాతథంగా కొనసాగుతుంది.వ్యాపార లావాదేవీల్లోనూ టీసీఎస్‌ను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. మద్యం, తుక్కు, ఖనిజాల విక్రేతలపై టీసీఎస్ రేటును 2 శాతానికి తీసుకొచ్చింది. తునికాకుపై ప్రస్తుతం ఉన్న 5% టీసీఎస్‌ను 2 శాతానికి తగ్గించింది.

రైల్వే హైస్పీడ్

మూలధన వ్యయంగా రూ.2.77 లక్షల కోట్లు

హైదరాబాద్ నుంచి మూడు కారిడార్లు

న్యూఢిల్లీ:రైలు బండి వేగాన్ని పెంచడానికి నిర్మలమ్మ సంకల్పించారు. దేశంలో ఏడు అధిక వేగ నడవాలు (హైస్పీడ్ కారిడార్లు), సరకు రవాణాకు ఒక ప్రత్యేక కారిడార్ నిర్మించడానికి బడ్జెట్లో కేటాయింపులు చూపించారు. రైలుమార్గాల నిర్మాణం, ఇంజిన్లు/ వ్యాగన్లు/ కోచ్‌ల కొనుగోలు సహా మొత్తంగా రూ.2,77,830 కోట్లను రైల్వేకు మూలధన వ్యయం కింద కేటాయించాలని బడ్జెట్లో ప్రతిపాదించారు. రైల్వేకు కేటాయింపుల్లో ఇదే అత్యధికం. మొత్తంగా రైల్వే ఆదాయం రూ.3,85,733 కోట్లు, వ్యయం రూ.3,82,186 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అదనంగా బడ్జెటేతర నిధులుగా రూ.15,000 కోట్లు అందనున్నాయి. మొత్తంగా రూ.3,547 కోట్ల మిగులు సాధించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌తో పోలిస్తే కొత్త కేటాయింపులు 10.25% ఎక్కువ. "ఆస్తులు సృష్టించడానికి, కొత్త పనులకు నిధులు ఇవ్వడానికి సరిపడినంత ఆదాయం రైల్వేకు సొంతంగా ఉండటం లేదు. అందుకే ప్రభుత్వం అదనంగా నిధులు ఇస్తుంది. ఆ ప్రకారం ఈసారి మూలధన వ్యయంగా రూ.2.77 లక్షల కోట్లు ఇవ్వాలని ప్రతిపాదించారు" అని రైల్వే అధికారి ఒకరు వివరించారు. రైళ్లు ఢీకొనకుండా నిరోధించే కవచ్ వ్యవస్థ విస్తరణకు ప్రాధాన్యం లభించనుందని చెప్పారు.

పర్యావరణ హితంగా మారుతాయి: నిర్మల

దేశంలో రవాణాను వేగవంతం చేయడానికి ఏడు హైస్పీడ్ కారిడార్లను కొత్త బడ్జెట్లో ప్రతిపాదించారు. ముంబయి-పుణె, పుణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, దిల్లీ-వారణాసి, వారణాసి-సిలీగుడీ, డాంకునీ (పశ్చిమబెంగాల్)- సూరత్ మధ్య ఇవి రానున్నాయి. వీటిలో డాంకునీ-సూరత్ మధ్య నిర్మించేదానిని సరకు రవాణాకు ప్రత్యేకంగా కేటాయిస్తారు. సుదూర ప్రయాణాల విషయంలో పర్యావరణహితమైన రవాణా వ్యవస్థగా ఈ కారిడార్లు మారుతాయని ఆర్థికమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

అధిక మొత్తం పింఛన్లకే

2024-25 ఆర్థిక ఆర్థిక సంవత్సరంలో రైల్వే వ్యయం రూ.3.32 లక్షల కోట్లు, ఆదాయం రూ.3.35లక్షల కోట్లుగా ఉంది. తద్వారా రూ.3,316.45 కోట్ల మిగులు సాధించింది. ఆ ఏడాది రైల్వే చేసిన ఖర్చులో అధిక మొత్తం (రూ.58,844.07 కోట్లు) ఉద్యోగుల పింఛన్లకే వెళ్లింది. ఇది 2026-27లో ఇది రూ.74,500 కోట్లకు చేరుతుందని అంచనా.

చైనాలో నలుగురికి మరణశిక్ష..

బీజింగ్:చైనాలో మరో నలుగురికి మరణశిక్ష అమలైంది. మ యన్మార్ కేంద్రంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ల్లోని సభ్యులకు ఈ శిక్షను అమలుచేసినట్లు షెంజెన్ ఇంటర్మీడియెట్ పీపుల్స్ కోర్టు వెల్లడించింది. హత్యలు, టెలికాం మోసం, డ్రగ్ ట్రాఫికింగ్‌తో పాటు ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గతేడాది కోర్టు ఈ శిక్ష విధించింది. ఆన్‌లైన్ మోసాలతోపాటు వివిధ కేసులు ఎదుర్కొంటున్న గ్యాంగ్‌లపై చైనా కొంతకాలంగా తీవ్ర చర్యలు తీసుకుంటోంది. ఇందులోభాగంగా మయన్మార్‌కు చెందిన ఇందులోభాగంగా మయన్మార్‌కు చెందిన11 మంది సభ్యుల నేర ముఠాకు మరణశిక్షను అమలు చేసినట్లు ఇటీవల స్థానిక మీడియా కథనాలు వెల్లడిం చాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు, జూద కార్యక లాపాలకు పాల్పడుతున్న ఈ మాఫియా.. వారివద్ద పనిచే స్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించిన 14 మంది చైనీయుల ప్రాణాలు తీసిందనే ఆరోపణలొచ్చాయి. ఈక్ర మంలోనే ఆ ముఠాలో సభ్యులైన నలుగురికి ఈ శిక్ష అమలైన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే దీనిని ఎప్పుడు అమలుచేశారన్నది మాత్రం తెలియరాలేదు.

ట్రంప్ సంస్థకు కనకవర్షం..

అధ్యక్షుడి కుటుంబంతో స్పెషేక్ డీల్..!

వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిప్టో కరెన్సీకి ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే ఆయన రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ కరెన్సీ విలువ దూసుకెళ్లింది కూడా. ఆ వ్యాపారంలో ట్రంప్ కుటుంబానికి కనకవర్షం కురుస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌తో డీల్ కుదుర్చుకోగా.. యూఏఈతో జరిగిన ఒప్పందం గురించి తాజాగా వెల్లడైంది. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి 2025లో ట్రంప్ ప్రమాణాస్వీకారానికి ముందు వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థతో యూఏఈలోని అబుదాబీ రాజ కుటుంబానికి చెందిన షేక్ తహనూన్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. 500 మిలియన్ డాలర్లతో 49శాతం వాటా కొనుగోలు చేశారని ఆ కథనాలు వెల్లడించాయి. కొనుగోలుదారులు సగం ముందస్తుగా చెల్లిస్తారు. అందులో ట్రంప్ కుటుంబసభ్యులకు 187 మిలియన్లు డాలర్లు వెళ్తాయి. ఈ డీల్‌పై అధ్యక్షుడి కుమారుడు ఎరిక్ ట్రంప్ కూడా సంతకం చేశారు. ఈ ఒప్పందం

2024లో వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థను ప్రారంభించారు. దీంతోపాటు ఎరిక్, డొనాల్డ్ జూనియర్‌లు అమెరికన్ బిట్ కాయిన్ ఇన్‌కార్పొరేటెడ్ పేరిట ఓ బిట్‌కాయిన్ మైనింగ్ కంపెనీని ఏర్పాటుచేశారు. వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ప్రతినిధులు గత ఏడాది ఏప్రిల్‌లో పాక్‌కు వచ్చి ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ సమక్షంలో 'పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్'తో ఒప్పందం చేసుకొన్నారు.

కారణంగా అమెరికా నుంచి యూఏఈకి ఏఐ హార్డ్‌వేర్ అందనుంది. అంతకుముందు జోబైడెన్ హయాంలో దీని కోసం ప్రయత్నించినా వీలుకాలేదు. స్పెషేక్‌గా పేరుపొందిన షేక్ తహనూన్.. యూఏఈ అధ్యక్షుడి సోదరుడు. అలాగే జాతీయ భద్రతా సలహాదారు. ప్రభుత్వానికి చెందిన వెల్త్‌ఫండ్‌కు అధిపతి కూడా.

యువాన్‌కు అంతర్జాతీయస్థాయి తీసుకురావాలి

ట్రంప్ కుమారులు ఎరిక్, డొనాల్డ్ జూనియర్, అల్లుడు జేరెడ్ కుష్నర్‌లు కలిసి

బంగారం ధరలను సామాన్యుడికి అందుబాటులోకి తేవాలి

ఈడీగి అనిత,డిప్యూటీ సర్పంచ్

రోజురోజుకు బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి నేటి సమాజంలో సామాన్యుడు మాసం బంగారం కొనలేని దుస్థితిలోకి చేరుకున్నాడు ప్రభుత్వాలు స్పందించి బంగారం ధరలను నియంత్రణలోకి తేవాలి.

బంగారం ధరలను నియంత్రించాలి

చెక్కల గౌరి

ఓవైపు ఆర్థిక పరిస్థితులు అగమ్యగోచరంగా మారడం దినసరి వస్తువుల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఈ సమయంలో బంగారం ధరలు ఆకాశానికి చేరుకున్నాయి సామాన్యుడి కొనలేని దుస్థితిలో ఉన్నాయి ప్రభుత్వాలు స్పందించి బంగారం ధరలను సామాన్యుడికి అందుబాటులోకి తేవాలి..

పసిడి పరుగుతో.. పేదోడి గుండెల్లో అలజడి

ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారమైన పెట్టేనా?

బంగారం పరుగుతో బెంబేలెత్తుతున్న సామాన్యుడు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : రోజురోజుకు బంగారం ధరలు పరుగులు పెడుతుండడంతో పేదోడి గుండెలో అలజడి మొదలైంది రోజు వారీగా కూలినలి చేసుకొని జీవనం సాగించే పేదోడు ఆడబిడ్డ పెళ్లికి కనీసం పూస్తేపెట్టెలు కొనలేని దుస్థితికి చేరుకున్నడు. బంగారం ధరల పరుగుతో బెంబేలెత్తిపోతున్నాడు గత రెండు రోజుల క్రితం తులం బంగారం లక్షవినబై నాలుగు వేల రూపాయలు ఉన్న బంగారం సోమవారం నాటికి లక్ష యాభైమూడు వేల రూపాయలకు చేరుకుంది. దీంతో సామాన్యుడు బంగారం వైపు కనీసం కన్నెత్తి చూడలేని దుస్థితి నెలకొంది.

భారతదేశంలో పెట్టుబడి దారులు బంగారంపైనే పెట్టుబడులు పెట్టడంతో కేంద్ర ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తుండడంతో బంగారం ధరలు రోజు రోజుకు లక్షల్లో పెరిగిపోతున్నా యి సామాన్యులకు అందు బాటులో లేకుండా పోతున్నా యి. దీనికి తోడు ఆడబిడ్డల వివాహ సమయంలో బంగారంతో పాటు వర కట్నాలు ఇచ్చే సంస్కృతి కొనసాగుతూ ఉండడంతో నేటికీ కూడా బంగారం వరకట్న వేధింపుల వల్ల కొందరు మహిళలు ఆత్మ హత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. అయితే సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్న నేటి సమాజంలో కూడా ఈ వరకట్నాలు బంగారం ఇచ్చే సంస్కృతిని సాంప్రదాయాలను పూర్తిగా నిషేధించాలని లేదంటే కేంద్ర ప్రభుత్వం బంగారం ధరలను సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా తీసుకురావాలని కొందరు మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

పెట్టుబడిదారులు తప్ప సామాన్యుడి కొనలేని స్థితిలో బంగారం ధరలు

మండ్ల భాను

రోజు రోజుకు బంగారం ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు భయాందోళనకు గురవుతున్నారు బడా పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులు తప్ప సామాన్యుడి కనీసం మాసం బంగారం కొనలేని స్థితికి బంగారం ధరలు చేరుకుంటున్నాయి ఈ ధరలను ప్రభుత్వాలు నియంత్రించి సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలి

యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కమ్యూనిస్టు నేత!

- ఆ నాయకుని వ్యవహారంపై గ్రామస్తులు, అధికారుల ఆగ్రహం

చేర్యాల ఫిబ్రవరి 02 (జనంసాక్షి) : కమ్యూనిస్టులు అంటే దోపిడిదారుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి ప్రజల నుండి దోచుకున్న సొత్తును దోపిడీదారుల నుండి స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచిన వ్యవస్థలో ఎంతో పేరుగాంచిన ఎర్రజెండా పార్టీ అంటే ప్రజలకు ఎంతో గౌరవం మర్యాద ఉండేది. కానీ చేర్యాల మండలంలోని ముస్తాల గ్రామంలో ఎర్రజెండా (సిపిఎం) పేరు చెప్పుకొని అనేక అక్రమాలకు పాల్పడుతూ చివరకు సొంత గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా ఎవరు నన్ను ఏమీ చేయలేరు అంటూ వీర్రవీగుతున్న ఓ కమ్యూనిస్టు నాయకుడు నిర్వాకం సంచలనాన్ని సృష్టిస్తుంది. ముస్తాల గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్ మావో అనేక అక్రమాలకు పాల్పడుతూ గత దశాబ్దాల కాలం నుండి ఎర్రజెండా పేరు చెప్పుకుంటూ గ్రామస్తులను భయపెడుతూ తన అక్రమాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. ఈ మధ్య కాలంలో గత కొన్ని సంవత్సరాల క్రితం ముస్తాల గ్రామంలోని బస్తి దవాఖాన పక్కన ఉన్న 1197లో గల 250 గజాల ప్రభుత్వ భూమిని మహిళా మండలి భవనానికి కేటాయించగా అదే స్థలంలో సిపిఎం పార్టీ నాయకులు కొంగరి మావో తన తండ్రి పేరు మీద స్మారక భవనాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవ చేస్తానంటూ ప్రగల్భాలు పలికి గత నెల గ్రామ సభలో తీర్మాన కాపీ ఉందని చెబుతూ ఇప్పటివరకు ఎలాంటి అనుమతి ఇవ్వకపోగా అదే స్థలంలో గత వారం రోజుల క్రతం మహిళా మండలి భవనానికి గ్రామపంచాయతీ పాలకమండలి తీర్మానం చేసి ఆ స్థలంలో మహిళా భవనాన్ని నిర్మించాలని నిర్ణయం చేయగా ఇదే అదునుగా భావించి ఆదివారం రోజు ఎవరూ లేని సమయంలో ఇదే భూమిలో ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టారు. అతని కబ్జాపై ఆగ్రహించిన గ్రామస్తులు, పాలక వర్గం, గ్రామ కార్యదర్శి ఆ స్థలానికి చేరుకొని నోటీసులు జారీ చేసి గ్రామస్తుల సహకారంతో రారీ గోడను తొలగించారు. ఈ విషయంపై పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ.. ఆక్రమించిన వ్యక్తికి గోడకు నోటీసులు అతికించామని, భూమిని ఆక్రమించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సందర్భంగా సర్పంచ్ మిల్లాపురం రజిత-వరేష్, ఉప సర్పంచ్ బైకని కమలాకర్ మాట్లాడుతూ.. కొంగరి వెంకట్ మావో అనే వ్యక్తి ఈ గ్రామంలో అనేక దౌర్జన్యాలు, భూకబ్జాలు పాల్పడిన సందర్భాలు చాలా ఉన్నాయని అన్నారు. ఎర్రజెండా పేరు చెప్పుకొని గ్రామంలో చాలమాని అవుతూ అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తమపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెబుతా

సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్ మావో

తాను కబ్జా చేశానని కొంతమంది కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి సమాధానం చెబుతానని వివరించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా.?
- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు.
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 02 (జనం సాక్షి) : ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2,22,23, 24,26, 27 రోడ్ షోలో ఆయన ప్రసంగించారు.పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయా లా?" అంటూ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుప డ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని,అది కాంగ్రెస్ మార్కుపాలన అని చెప్పారు.

ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- హాలియాలో 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక
- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమక్షంలో గులాబీ కండువాలు
- కేసీఆర్ దూరదృష్టి నాయకత్వం కీర్తన
- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

హాలియా, ఫిబ్రవరి 2: హాలియా పట్టణం 4వ వార్డు (జంగాల కాలనీ)కి చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. కడమంచి శ్రీను ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.

చేరికైన వారందరికీ నోముల భగత్ కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అపూర్వ ప్రగతి సాధించిందని కొనియాడారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజల పార్టీ అని, మాటలు చెప్పే పార్టీ కాదు -- పని చేసే పార్టీ అని.. తెలంగాణ ఆత్మగౌరవం, స్వాభిమానం కాపాడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి హాలియా పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయాలని కార్యకర్తలు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వద్దే సతీష్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, పట్టణ అధికార ప్రతినిధి సురభి రాంబాబు, మాజీ మార్కెట్ డైరెక్టర్ పొదిల్ల శ్రీనివాస్, సర్పంచ్ బైరం కృష్ణ, కడమంచి లింగయ్య, కొండపల్లి సైదులు, సారయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికల కోసం కన్నకూతుర్ని హత్య చేసిన తండ్రి

నిందితుడు అరెస్ట్

నిజామాబాద్, ఫిబ్రవరి 2: సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న స్వార్థం కోసం కన్నకూతుర్నే కడతేర్చిన దారుణ ఘటన మహారాష్ట్రలో చోటు చేసుకుంది. మహారాష్ట్రలోని కేరూరు సర్పంచ్‌గా పోటీ చేయాలని నిర్ణయించుకున్న పాండురంగ అనే వ్యక్తి.. ముగ్గురు పిల్లలు ఉంటే అర్హత లేదన్న నిబంధనను అడ్డుకట్ట వేసుకుని పెద్ద కూతురు ప్రాచీని హత్య చేశాడు. పెద్ద కూతుర్ని చంపితే ఇద్దరు పిల్లలే ఉంటారని.. ఆమెను నిజామాబాద్ జిల్లా ఎడపల్లి సమీపంలోని నిజాం సాగర్ కాలువ ఒడ్డుకు తీసుకెళ్లాడు. నీళ్లు చూద్దామన్న నెపంతో కాలువలో తోసేసి ఇంటికి వెళ్లిపోయాడు. పోలీసుల దర్యాప్తులో నిందితుడు నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేశారు.

అక్రమ మట్టి తరలింపుపై అధికారుల స్పందన

ఖిల్లా ఘనపురం, (జనం సాక్షి):

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఘనపురం చెరువు నుంచి అక్రమంగా ఆదివారం తరలించిన మట్టి పై మండల తహసీల్దార్ సుగుణ, మైనింగ్ అధికారులు స్పందించారు. ఎలాంటి అనుమతులు లేకుండ దాదాపు వంద ట్రాక్టర్‌ల మట్టిని అక్రమంగా తరలింపు విషయాన్ని జనం సాక్షి వెలుగులోకి తెగ స్పందించిన అధికారులు సోమవారం తహసీల్దార్ బి. సుగుణ, మైనింగ్ ఆర్. ఐ. సురేఖ లు ఓ ఇటుకబట్టి స్థలం లో నిల్వ చేసిన మట్టిని గుర్తించారు. మట్టిని పరిశీలిస్తున్న అదే సమయం లో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇటుకల ట్రాక్టర్ ను అడ్డగించి 20,000 వేల రూపాయల జరిమానా విధించి నట్లు అధికాలు వెల్లడించారు, మట్టి పరిశీలన చేసేందుకు చీకటి కావడంతో అక్రమంగా నిల్వ చేసిన మట్టిని కోలుతాలు చేసేందుకు విలుకదాని మంగళవారం మరోసారి పరిశీలించి పంచనామా నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ బి. సుగుణ, మైనింగ్ ఆర్. ఐ. సురేఖ, రెవిన్యూ ఆర్. ఐ. తిరుపతయ్య లు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో గుర్రంపోడ్ ఆర్ఐ

గుర్రంపోడు, ఫిబ్రవరి 02: (జనంసాక్షి) : భూమి రికార్డుల పునరుద్ధరణ కోసం లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ అధికారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) మహమ్మద్ అబ్దుల్ హకీమ్ సోమవారం రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఉట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ గోరోమియా కు సంబంధించిన సర్వే నెం. 225/6లో గల 1.15 ఎకరాల భూమి వివరాలు ఆన్‌లైన్ 1-బి రిజిస్టర్ (ఆర్ ఓ ఆర్) నుండి తొలగించబడ్డాయి. వీటిని తిరిగి పునరుద్ధరించేందుకు అవసరమైన ఫైల్‌ను ప్రాసెస్ చేసి తహసీల్దార్‌కు పంపేందుకు ఆర్ఐ హకీమ్ రూ. 2,20,000 లంచం డిమాండ్ చేశారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చుకోలేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.ఏసీబీ అధికారుల సూచన మేరకు బాధితుడు సోమవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొదటి విడతగా రూ. 20,000 నగదును ఆర్ఐకి అందజేస్తుండగా, అప్పటికే మాటువేసిన ఏసీబీ బృందం ఆయనను చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, అతనికి కెమికల్ టెస్ట్ నిర్వహించగా పాజిటివ్ అని తేలింది.అధికారిక విధులను నిర్వర్తించడానికి లంచం డిమాండ్ చేసినందుకు గానూ హకీమ్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడిని విచారణ నిమిత్తం హైదరాబాద్‌లోని ఎస్పీఈ ఉ ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. అవినీతికి పాల్పడే అధికారులు ఎంతటి వారైనా వదిలేది లేదని ఈ సందర్భంగా ఏసీబీ అధికారీ జగదీష్ చందర్ హెచ్చరించారు.

సుస్థిర అభివృద్ధే ముఖ్యం

- పర్యావరణ సంక్షోభానికి సమతుల్య అభివృద్ధి ఒక్కటే పరిష్కారం
- చిత్తడి నేలలు జీవవైవిధ్యానికి ఆశ్రయం
- ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి
- కొడంగల్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం

కొడంగల్, ఫిబ్రవరి 2: ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్‌లో నేడు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం (వెట్ ల్యాండ్స్ డే) సందర్భంగా కళాశాల వృక్ష మరియు జంతు శాస్త్ర విభాగాలు మరియు ఎకో క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "ప్రపంచ పర్యావరణ సంక్షోభం - ఒక పరిష్కార మార్గం" అను అంశంపై నిర్వహించిన స్వాగతోపన్యాసానికి ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధి, పర్యావరణం అనునవి ఒక నాణేనికి రెండు వైపుల వంటివి అని, అడవులు, భౌగోళిక వనరుల అసమతుల్య వినియోగం వల్ల జీవ వైవిధ్య వినాశనం, వాతావరణ మార్పులు, ఓజోన్ పొర క్షీణత, ఎడారీకరణ, రేడియో ధార్మిక ప్రభావాలు వంటి ఏన్నో దుష్ప్రభావాలు కలుగుతున్నాయని సమతుల్యతతో కూడిన అభివృద్ధి ఒక్కటే దీనికి పరిష్కారమన్నారు. చిత్తడి నేలలు పర్యావరణ పరంగా ఎంతో విలువైనవని, అవి ఎన్నో జీవరాశు లకు ఆశ్రయ మిస్తాయని కాని అవి నేడు అనేక ఒత్తిడులకు గురవుతున్నాయని వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించి ఐక్య రాజ్య సమితి సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, జంతుశాస్త్ర అధ్యాపకులు రమేష్, హరిప్రియ అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్స కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

మర్రిగూడ, ఫిబ్రవరి 2(జనం సాక్షి) : వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలోని పలు ప్రాథమిక చికిత్స కేంద్రాల్లో అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల వైద్యాధికారి శాలిని మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా రోగులకు స్టెరాయిడ్స్, యాంటీబయోటిక్స్ వంటివి వాడినట్లు రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అర్హత లేకుండా అధిక మోతాదు మందులు వాడటంపై క్లినిక్ నిర్వాహకులను హెచ్చరించారు.మందుల నిల్వలు,చికిత్స రికార్డులను తనిఖీ చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,అనుమతి పత్రాలు లేని క్లినిక్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత్ భారత్ పేరుతో పేదలకు మొండి చేయి

- ధనికుల ఆస్తులు రెట్టింపు చేసే బడ్జెట్
- పిసిసి మెంబర్ మహ్మద్ జావేద్ ఆరోపణ

ఖమ్మం టౌన్(జనం సాక్షి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ అనే పేరుతో పేదల కు మొండి చేయి చూపి ధనికుల ఆస్తులను రెట్టింపు చేసేలా ఉందని పీసీసీ మెంబర్ మహమ్మద్ జావేద్ విమర్శించారు. బడ్జెట్ ప్రధానంగా మౌలిక సదుపాయాలు రక్షణ మూలధన వ్యయాలపై దృష్టి సారించడంతోపాటు పన్నుల పెంపులు (సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ వంటివి) ఉండడంతో దీనివల్ల సామాన్యులకు ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పన్ను భారం పెంచిన మధ్యతరగతి రైతులకు నిరాశే మిగిల్చిందని అన్నారు. రైతు సాయం పీఎం కిసాన్ నిధిని కూడా పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం ఘోర అన్యాయమని ఆయన మండిపడ్డారు.సాగునీటి, రహదారి, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. , కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సహకార ఫెడరలిజం స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం రాష్ట్ర అభివృద్ధిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందని హెచ్చరించారు.తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర హక్కుల విషయంలో మౌనంగా ఉన్న బీజేపీ ఎంపీలు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడకపోవడం సిగ్గుచేటని జావీద్ గారు వ్యాఖ్యానించారు.

శివరాత్రి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

- అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలి
- భక్తులకు సౌకర్యాలు కల్పించండి
- ట్రాఫిక్, భద్రతకు ప్రత్యేక చర్యలు
- జాతర చైర్‌పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశాలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (జనంసాక్షి): వేములవాడలో జరగనున్న మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ప్రణాళికలతో అన్ని శాఖల అధికారులు సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీ చైర్‌పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఎస్పీ మహేష్ బీ గితే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.

ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో జరగనున్న జాతరను సమన్వయంతో విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ భీమన్న ఆలయం వరకు రోడ్ల మరమ్మతులు, బారికేడింగ్ పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా 600 బస్సులు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఆలయ పరిసరాలు, పార్కింగ్, క్యూ లైన్లలో మూడు షిఫ్టుల్లో సిబ్బంది ఉండేలా చూడాలని జడ్పీ డిప్యూటీ సీఈఓ, మున్సిపల్ కమిషనర్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తర్వాత మూడు రోజుల వరకు పారిశుధ్యం అందించాలని సూచించారు.

హెల్ప్ డెస్క్‌లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. తాగునీరు, అల్పాహారం సౌకర్యాలు కల్పించాలని మిషన్ భగీరథ, ఆలయ అధికారులకు సూచించారు. 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేలా సెస్ అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రసాదం, ఆహార పదార్థాలు పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, పార్కింగ్, దర్శనం నియంత్రణకు జిల్లా స్థాయి అధికారులను నియమించా మని తెలిపారు. కోడెల నిర్వహణకు పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగం నిషేధం, వృద్ధులు, దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు..

ఎస్పీ మహేష్ బీ గితే

మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బీ గితే తెలిపారు. సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ భద్రత చర్యలు పర్యవేక్షిస్తామన్నారు. తిప్పాపూర్ బస్సు స్టాండ్, ఇతర బస్సు స్టాండ్, రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఏకాంత సేవలు,పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ తెలిపారు.భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా స్వామి వారికి టిటిడి ద్వారా పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యం లో అందిస్తారన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ రమాదేవి,ఆర్డీఓలు రాధాబాయి,వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో క్షుద్ర పూజల పేరిట లక్షల దోపిడీ

- లంకె బిందెలు, మృత్యు భయం చూపి ముంచేశారు.
- అంతర్ జిల్లా మాయగాడి అరెస్ట్ 7 లక్షల నగదు, విలాసవంతమైన కార్లు స్వాధీనం : ఎస్పీ
- దొంగ బాబా గుట్టురట్టు.. నిందితుడు అరెస్ట్
- మరో ఇద్దరు నిందితుల గాలింపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : గత నెల 26 నాడు నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హొన్నజిపేట్ గ్రామశీ, కు చెందిన దుమ్మల్ల బీరవ్వ వాస్తు, క్షుద్ర పూజలు, అద్వితీయ శక్తులున్నాయని నటిస్తూ, ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని, అవి తీసివేయకపోతే కుటుంబంలో మరణం సంభవిస్తుందని భయపెట్టి, పూజల పేరుతో బెదిరించి మొత్తం 8,20,000 తీసుకొని మోసం చేశారని డబ్బులు తీసుకున్న అనంతరం నిందితులు ఫోన్‌లకు స్పందించకుండా తప్పించుకున్నారు. అని ఫిర్యాదు మేరకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.పిర్యాదురాలు ఇచ్చిన సమాచారం మేరకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంకి చెందిన కడమంచి నర్సింలు అలియాస్ నర్సారెడ్డితో పాటుగా మరో ఇద్దరు వ్యక్తులు కలిసి అమాయక ప్రజలను మూఢనమ్మకాల పూజలు ద్వారా భాదలు తొలుగుతాయని నమ్మించి బంగారం నిధులు తీసి దానికి లక్షలు నగదు మరియు ఆన్లైన్ ద్వారా డబ్బులు లాగుతున్నారని నిర్ధారణకు రావడం జరిగింది.వీరు గత సంవత్సరములో అక్టోబర్ నెలలో భిక్షాటన పేరుతో చిన్న మల్లారెడ్డి గ్రామానికివెళ్లి అక్కడ లాస్య అనే వారి కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు ముందుగా తెలుసుకొని లాస్య సోదరుడు సురేష్‌కు కిడ్నీ వ్యాధి, తల్లికి కూడా అనారోగ్య సమస్యలు ఉన్నట్టు వారికి ముందుగానే చెప్పడం ద్వారా వారి వద్ద నమ్మకం సంపాదించాడు. అనంతరం, వారి ఇంట్లో"లంకె బిందెలు ఉన్నాయని, వాటి కారణంగా అనారోగ్యాలు వస్తున్నాయని తీసివేయకపోతే కుటుంబంలో ఎవరో ఒకరు చనిపోతారని భయపెట్టి 14,00,000 వరకు ఖర్చు అవుతుందని చెప్పి 2,93,000 తీసుకున్నారు. కడమంచి నర్సింలు అలియాస్ నర్సారెడ్డి తండ్రి దుర్గయ్య వయసు 30 సం.లు, కులం ఎస్సీ బుడగ జంగం, వృత్తి భిక్షాటన నివాసం చిర్ల వంచ గ్రామం వేములవాడ మండలం సిరిసిల్ల జిల్లా.

స్వాధీన పరచుకున్న వస్తువులు ఇతని వద్ద నుండి నగదు:7,00,000

వాహనాలు మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు, హ్యుండాయ్ క్రెటా కారు,ఒక మొబైల్ ఫోన్,వీరు ముగ్గురు కలసి సదాశివనగర్ మరియు జనగామ జిల్లా కోడకండ్ల పోలీసు స్టేషన్ పరిదిలో నేరాలు చేసినట్లు తెలిసినది.పరరారీలో ఉన్న ఇద్దరినీ కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు.ప్రజలు ఇలాంటి మూఢనమ్మకాల మాటలు నమ్మవద్దని ఎవరైనా ఈ విధంగా భయపెడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గాని లేదా డయల్ 100కి గాని సమాచారం ఇవ్వాలని కోరుతున్నాము. జిల్లాలో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యస్పి తెలియజేశారు.

విద్యార్థులందరికీ ప్రాథమిక సామర్థ్యాలు తప్పనిసరి

- 3వ తరగతి పూర్తయ్యే నాటికి అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానంపై పట్టు
- ఎఫ్ఎల్ఎన్ అమలుపై ప్రత్యేక సమీక్ష
- ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఫిబ్రవరి 2(జనం సాక్షి) : విద్యార్థులందరికీ ప్రాథమిక సామర్థ్యాలు తప్పనిసరని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎఫ్ఎల్ఎన్ (తొలిమెట్టు) అమలుపై విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. 3వ తరగతి పూర్తయ్యే నాటికి ప్రతి విద్యార్థి ధారాళంగా చదవడం, రాయడం, కూడికలు, తీసివేతలు వంటి ప్రాథమిక గణిత సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలు సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలును పర్యవేక్షించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు.

టీఎల్ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) వినియోగం, విద్యార్థుల హాజరు పెంపు కోసం ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్, ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ఫిబ్రవరి 1 నుంచి 7 వరకు జిల్లాలోని 54 గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక పశు వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. జాతీయ సేవా పథకంలో భాగంగా నిపుణులైన పశు వైద్యులు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి శిబిరాలు నిర్వహిస్తారు. జబ్బు పడిన పశువుల చికిత్స, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చూలు నిర్ధారణ పరీక్షలు, ఎదుకు రాని పశువుల చికిత్స, శస్త్ర చికిత్సలు, ఏలిక పాముల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, పశు పోషణ, సంరక్షణపై అవగాహన, పశుగ్రాసాల సమాచారం అందిస్తారు. శిబిరాలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు బృందాలు ఏర్పాటు చేశామని, గ్రామాలకు నేరుగా వచ్చి సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తలకు బలమైన గాయాలతో వృద్ధురాలి హత్య

నిజాంపేట్ ఫిబ్రవరి 2(జనం సాక్షి) : కుతుబుల్లాపూర్ నియోజక వర్గం జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ చర్చి గాగిల్లాపూర్ కమాన్ ఎదురుగా గల ఇంటిలో ఓ వృద్ధురాలు హత్యకు గురైన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది . చిన్న బత్తిని రాయన్న ,సుశీలమ్మ వయస్సు 85 సంవత్సరాలు. చాలా సంవత్సరాల క్రితం చర్చి గాగిల్లాపూర్ కు వచ్చి ప్రధాన రోడ్డులో ఇల్లు స్థిర నివాసం. వీరికి సంతానం నివాసం ఇద్దరు కుమారులు ఒక కుమార్తె పెద్ద కుమారుడు జగద్గిరిగుట్ట లో నివాసితుడు, రెండవ కుమారుడు చర్చి గాగిల్లాపూర్ లో మరో ఇంటిలో నివాసితుడు. కుమార్తె మైసూర్ లో అందరూ వారి వారి వారి కుటుంబంతో నివసిస్తూ ఉంటుంది. భర్త చనిపోవడంతో వృద్ధురాలు చర్చి గాగీ ల్లాపూర్ కమాన్ ఎదురుగా గల తన సొంత ఇంటిలో మనవడితోపాటు నివసిస్తుంటుంది. మనుమడు ప్రైవేట్ లో ఉద్యోగం కావడంతో సోమవారం ఉదయం తన విధుల్లో భాగంగా ఉద్యోగం కు వెళ్ళాడు. సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో వృద్ధురాలు సుశీలమ్మ రోజువారి లాగే ఒంటరిగా ఉంది. ప్రధాన రహదారి పెట్టర్ కిరాయి నిమిత్తం ఉద్యోగంలో ఉన్న మనమడికి ఓ వ్యక్తి ఫోను చేయగా తన నానమ్మ ఇంటిలో ఉంటుందని కిరాయి గురించి తెలుసుకోవచ్చని తెలపడంతో సదరు వ్యక్తి గేటు తెరిచి లోపలికి వెళ్లగా అప్పటికే వృద్ధురాలు సుశీలమ్మ హత్య కావించబడి పడి వృద్ధురాలు తలకు బలమైన గాయాల తో హత్య గావింపబడి ఉన్నట్లు, సదర్ ఆ వ్యక్తి పరిగెత్తుకుంటూ బయటకు వచ్చి పక్కనున్న వారికి తెలపడంతో సమీపంలో నివాసం ఉంటున్న వృద్ధురాలు రెండవ కుమారుడు కుటుంబానికి సమాచారం తెలపడంతో వెంటనే వచ్చిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ సతీష్ నేతృత్వంలో పోలీసులు లోపలికి వెళ్ళగా మృతురాలి తలపై గాయాలున్నట్లు, చెవుల కమ్మలు తీసుకు వెళ్లినట్లు, అలాగే బీరువా తలుపులు తెరిచి ఉన్నట్లు గుర్తించారు. హత్య జరిగిన సమయం నిందితుడు వివరాలను సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారాలు తో పాటు, క్లూస్ టీమ్ తో వచ్చి కొనసాగిస్తున్నామని. త్వరలో పూర్తి వివరాలు తెలుస్తాయని సీఐ సతీష్ తెలిపారు.

గౌడ కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించండి

- గౌడ కమ్యూనిటీ హాల్, హాస్టల్‌కు స్థలం కేటాయించండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు వినతిపత్రం
- రాఘవాపూర్ శివారులో 3 ఎకరాల ప్రభుత్వ భూమి డిమాండ్
- జిల్లాలో 80 వేల గౌడ జనాభా.. సంక్షేమం కోసం సదుపాయాలు అవసరం
- గౌడ సంఘాల నాయకుల ఆవేదన

పెద్దపల్లి, ఫిబ్రవరి 2: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్, గౌడ హాస్టల్ నిర్మాణం కోసం మూడు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని గౌడ సంఘాల నాయకులు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు.

జేఏసీ నాయకులు రిటైర్డ్ సీఐ చిప్ప రాజమౌళి గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, సింగం సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ.. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 7,95,332 జనాభాలో గౌడ కులస్థులు సుమారు 80 వేల మంది ఉన్నారని, చాలామంది ఇప్పటికీ గీత కార్మికులుగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ కూడా లేదని, వివాహాది శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు ఉన్నప్పటికీ గౌడ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని.. రాఘవాపూర్ గ్రామ శివారులోని సర్వే నం.1072లో అందుబాటులో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి కమ్యూనిటీ హాల్, హాస్టల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్యాల రాంచంద్రం గౌడ్, పడాల కొమురయ్య గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, పడాల సతీష్ గౌడ్, అంజి గౌడ్, గుర్రం సదయ్య గౌడ్, కుమార్ గౌడ్, మ్యాదగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, నాగుల రాజేశం గౌడ్, పాకాల రాజయ్య గౌడ్, తోడేటి మురళి గౌడ్, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, బాలసాని చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బరిలో

బీఆర్ఎస్‌లో ఆశావహుల మధ్య భారీ పోటీ

బుజ్జగిస్తున్న బోయినపల్లి వినోద్ కుమార్, గంగుల కమలాకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు జీ.వి.రామకృష్ణారావు.

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 02 (జనంసాక్షి): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేటర్ గా పోటీ చేసేందుకు బి ఆర్ ఎస్ పార్టీలో ఆశావహుల మధ్య భారీ పోటీ ఏర్పడింది. ఒక్కొక్క డివిజన్ నుంచి ముగ్గురు నలుగురు చొప్పున కార్పొరేటర్ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ఈ పోటీని నివారించి పార్టీ తరపున ఒక్కరు మాత్రమే ఎన్నికల బరిలో నిలిచే విధంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ, కరీంనగర్ కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల పార్టీ ఇన్చార్జి బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒకవైపు, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి.రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మణ్ రావు మరో వైపు రంగంలో దిగారు. పార్టీ తరపున ఒక్కరే కార్పొరేటర్ బరిలో ఉండేలా బుజ్జగింపులు చేస్తున్నారు. కీలక సమయంలో పోటీ నివారించి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బిఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు వారు వ్యూహాన్ని రచించారు. అందులో భాగంగా పార్టీలోనే పోటీని నివారించి అందరూ ఐక్యమత్యంతో మున్సిపల్ ఎన్నికలను సవాల్ గా తీసుకొని గెలుపొందేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని వారు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

అంతర్ రాష్ట్ర దొంగల గ్యాంగ్ అరెస్టు వరుస

దొంగతనాల కేసులు చేదింపు

గాన ఒడిశా వ్యాప్తంగా దొంగతనాలు వివరాలు వెల్లడించిన ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రతినిధి ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : కామారెడ్డి జిల్లాలో అంతర్ రాష్ట్ర దొంగల గ్యాంగ్ ను సోమవారం అరెస్ట్ చేశారు. వరుస దొంగతనాల కేసులు ఛేదించారు. తెలంగాణ ఒడిశా వ్యాప్తం గా దొంగతనాలు. చేస్తున్నారని,జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర వెల్లడించారు. కామారెడ్డి జిల్లా పరిధిలో వరుసగా జరుగుతున్న దొంగతనాల కేసులను సమర్థవంతంగా ఛేదిస్తూ, అంతర్ జిల్లా దొంగల గ్యాంగ్‌కు చెందిన నిందితులను కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

కామారెడ్డి అశోక్ నగర్ కాలనీలో గత నెల తేదీ 02న జరిగిన దొంగతనానికి సంబంధించి బాధితుడు మాలోత్ బాలు తండ్రి గోప్యగారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా, ఈ కేసులో ఒక నిందితుడు అయిన చిల్లకూరి కృష్ణారెడ్డి అలియాస్ చండి కృష్ణ ను గత నెల 09 న అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని.ఈ కేసులో తప్పించుకొని తిరుగుతున్న ఇతర నిందితులను సోమవారం సిరిసిల్ల బైపాస్ వద్ద వాహనాల తనిఖీ సందర్భం గా అనుమానాస్పదంగా కనిపించడంతో పట్టుకొని విచారించగా, వారు తమ నేరాలను ఒప్పుకున్నారు.పట్టుబడిన నిందితులు మూడవత్ అంజియా మరియు సత్యనారాయణ కలిసి, చిల్లకూరి కృష్ణారెడ్డి అలియాస్ చండి కృష్ణ మరియు గొడుగు ప్రభు నర్సాపూర్ అనే వ్యక్తులతో కలిసి తెలంగాణ మరియు ఒడిశా రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల్లో రాత్రి, పగలు సమయాలలో తాళాలు వేసిన ఇళ్ళు, షాపుల షెటర్లను ఇనుప రాడ్లతో పగలగొట్టి దొంగతనాలు చేసినట్లు వెల్లడైంది.దొంగతనాల కోసం ఒక గ్లామర్ బైక్‌ను దొంగిలించి, నంబర్ ప్లేట్ మార్చి వినియోగించినట్లు కూడా తేలింది. ఈ విషయములో జీడిమెట్ల పియస్ నందు కేసు నమోదు కాబడింది. దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలు, నగదు, సెల్ ఫోన్లను ముత్తూట్ ఫైనాన్స్ వంటి సంస్థల్లో కుదువ పెట్టడం లేదా గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మడం, అలాగే సత్యనారాయణ ద్వారా ఇతరులకు అమ్మించి వచ్చిన డబ్బును జల్సాలు, మద్యం మరియు పేకాటకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. వీరి వద్ద నుండి వివో కంపెనీ సెల్ ఫోన్. ఒక వెండి మొలత్రాడు. ఒక వెండి ఉంగరం. ఒక వెండి గొలుసు, వీరు వివిధ జిల్లాలో అనేక కేంద్రంలో ఉన్నారని తెలిపారు.ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన కామారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ బి. నరహరి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్, ఏఎస్ఐ రంగా రావు, పిసిఎస్ కమలాకర్, రాజు, సంపత్, సిసిఎస్ సిబ్బంది సిహెచ్. మహేందర్, హెడ్ కానిస్టేబుల్ జి. శ్రీనివాసరావు, ఏఆర్‌హెచ్‌సిఐటీ సెల్ మరియు పిసీ జగణపతి ఉన్నారు.

కామారెడ్డి జిల్లా అశోక్ నగర్ కాలనీలో దారుణం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) : గుర్తుతెలియని వ్యక్తిని హత్య చేసి మెండాన్ని సంచిలో ఉంచి బావిలో వదిలి వెళ్ళిన గుర్తు తెలియని దుండగులు. తలకాయ కోసం వెతుకుతున్న పోలీసులు జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ గ్రౌండ్ సమీపంలోని సిఎస్ఐ పాఠశాల సమీపం లోని బావిలో చోటు చేసుకున్న సంఘటన చెత్త పేపర్లు ఏరుకునే వ్యక్తులు చెత్త ఏరు తుండగా వారికి గోనెసంచిలో శవం కనబడడంతో భయపడిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని శవాన్ని పరిశీలించి మొండాన్ని స్వాధీనం చేసుకొని తలకోసం పోలీస్ డాగ్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల భద్రతే ఆపరేషన్ స్మైల్ లక్ష్యం

- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా
- అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్-12 విజయవంతం
- కమీషనరేట్ పరిధిలో 166 మంది బాలలు విముక్తి, 20 కేసులు నమోదు

గోదావరిఖని, జనంసాక్షి : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి సంవత్సరం రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తోంది. ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయబడిన, అలాగే కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్ళు, వివిధ కంపెనీలు మరియు రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా అవసరమైతే చిల్డ్రన్ హోమ్‌లకు పంపించడం జరుగుతుంది.దీనిలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమాన్ని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతం గా నిర్వహించా మని రామగుం డము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్‌కు ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందితో ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, మొత్తం (166) మంది బాల బాలికలను గుర్తించి నట్లు వెల్లడించారు.పెద్దపల్లి జిల్లా పరిధిలోలి బాలురు - 30, బాలికలు - 18, మొత్తం - 48 మందిని గుర్తించి, 05 కేసులు నమోదు చేసి 05 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.మంచిర్యాల జిల్లా పరిధిలోలి బాలురు - 93, బాలికలు - 25, మొత్తం - 118 మందిని గుర్తించి, 15 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సి న బాధ్యత మనందరిపైనా ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తా మని తెలిపారు.ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు గానీ, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గానీ, లేదా తప్పిపోయిన, వదిలివేయ బడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మికులను నియమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

కల్దుర్కిలో అలరించిన కుస్తీ పోటీలు పాల్గొన్న మహిళా యోధురాలు

బోధన్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో వీరభద్ర స్వామి జాతరను పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రతి ఒక్కరిని అలరించాయి. ఆదివారం రాత్రి రథోత్సవమును ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు అనంతరం కుస్తీ పోటీలను సైతం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయితే నేడు నిర్వహించిన కుస్తీ పోటీలలో మహారాష్ట్ర నాందేడ్ జిల్లా నాయ్‌గావ్ తాలూకా ఆసాఉసా గ్రామానికి చెందిన ప్రన్విత అనే మహిళా యోధురాలు కుస్తీ పోట్ల పాల్గొని ప్రతి ఒక్కరిని ఆశ్చర్యానికి గురిచేసింది. సదరు మహిళా మల్ల యోధురాలు పురుషులతో సమానంగా కుస్తీ పోటీలో పాల్గొని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షు లు గంగాధర్, మాజీ సర

నాడు పార్కులే... నేడు ప్లాట్లుగా మారుతున్నాయ్

- ప్రజావసర స్థలాలను పరిరక్షించాలంటూ వినతులు
- హైడ్రా ప్రజావాణికి 65 ఫిర్యాదులు

హైదరాబాద్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి) : లే ఔట్ వేసినప్పుడు పార్కులుగా చూపించారు. తర్వాత అవి ప్లాట్లుగా మార్చేసి లే ఔట్ వేసిన వారితో పాటు.. కాలనీ సంక్షేమ సంఘాల వారు అమ్ముకుంటున్నారని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ లే ఔట్ నుంచి హుడా లే ఔట్ వరకూ ఇదే పరిస్థితి నెలకొందని వాపోయారు. పార్కులుగా పేర్కొంటూ ఆయా గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు గిఫ్ట్ డీడ్‌లు రాసిచ్చిన తర్వాత కూడా పార్కు స్థలాలు ప్లాట్లుగా మారినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, రహదారులను కూడా వదలకుండా కబ్జాలు చేస్తున్నారంటూ పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. గతంలో 7 కాలనీలకు దారి చూపుతూ ఆక్రమణలతో పాటు ప్రహరీలను హైడ్రా తొలగించినా ప్రయోజనం లేకపోయిందని తుర్కయాంజల్ మున్సిపాలిటీ 24వ వార్డు నివాసితులు ఫిర్యాదు చేశారు. అక్కడ రోడ్డు వేయడానికి ఆక్మణదారులు అడ్డు చెబుతున్నారని.. స్థానిక అధికారులు చొరవ చూపడంలేదని ..వెంటనే రోడ్డు వేయాలని కోరారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి వచ్చిన 65 ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా పరిశీలించి.. ఫిర్యాదు దారుల ముందే సంబంధిత అధికారులకు పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి2 (జనంసాక్షి) : రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శిం చారు. ముఖ్యంగా తెలం గాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ , నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని విమర్శించారు. ఐటి , పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలు

- కార్యకర్తలకు కెటిఆర్ కృతజ్ఞతలు

హైదరాబాద్, ఫిబ్రవరి2 (జనంసాక్షి) : ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలువడాన్ని నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. గ్రామగ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు తమ అధినేతకు మద్దతుగా కదం తొక్కారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామగ్రామాన గర్జించిన కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'ఆదివారం ఉదయం నుంచే గ్రామగ్రామాన గర్జించిన మా కార్యకర్తలకు, సోషల్ మీడియాలో మద్దతుగా నిలిచిన వారియర్‌లకు, ప్రతి పట్టణంలో కదంతొక్కి మోటర్ సైకిల్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలతో హోరెత్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా గొప్పగా పోరాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

9,10 తేదీల్లో ఉస్మానియాలో తెలుగు లిటరరీ కాంగ్రెస్

హైదరాబాద్, ఫిబ్రవరి2 (జనంసాక్షి) : ఈనెల 9, 10 తేదీల్లో రూమ్ నెంబర్ 133, ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు రెండవ తెలుగు లిటరరీ కాంగ్రెస్ జరగబోతోంది. యువరచయితల సాహిత్య సజన కేంద్రంగా జరగబోతున్న ఈ కాంగ్రెస్లో మొత్తం పది సెషన్లు ఉంటాయి. దాదాపు 55 మంది యువ కవులు, రచయితలు, నవలాకారులు, విమర్శకులు, సినిమా రచయితలు పాల్గొంటారని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం తెలిపారు. ఈ రెండు రోజులూ ఆర్ట్స్ కళాశాల ముందు బహిరంగ ఆవరణలో కవితా దునియా, కవిత జిందగీ పేర్లతో కవితా పఠనం, గాన/కళా ప్రదర్శనలు జరుగుతాయి. దీంట్లో దాదాపు 40 మంది యువ కవిగాయకులు, జానపద వత్తికళా ప్రదర్శకులు పాల్గొంటారు. ఈ రెండవ కాంగ్రెస్ కు డైరెక్టర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ చింతకింది కాశీం, కన్వీనర్‌గా తెలుగుశాఖ అధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మవ్యవహరిస్తారు.

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

- కులం కాదు.. గుణం చూసి ఓటేయండి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల్లో తాము పోటీ చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

మరింతగా బిగివస్తున్న బంగారం ధరలు

- 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక
- 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900
- రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర

హైదరాబాద్, ఫిబ్రవరి2 (జనంసాక్షి) : బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.

చీరల గురించి కాదు..బడ్జెట్‌పై చర్చించండి

- సోషల్ మీడియా వార్తలపై నిర్మలమ్మ అసహనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి2 (జనంసాక్షి) : ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే ఆమె చేనేతకు సంబంధించిన ప్రత్యేకించిన చీరలను ధరిస్తారు. అలాగే ఎంతో హుందాగా దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఏటా ఆమె ధరించే చీరలపై చర్చ సాగుతూనే ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్రోజు నేను ఏం ధరించబోతున్నా ననే ప్రశ్నలు నాకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బ్జడెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బ్జడెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు.బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

- బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు
- ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు. హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

రాజధాని నిర్మాణంలో భాగంగా లండన్‌కు మంత్రి నారాయణ

అమరావతి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా పలు ప్రాజెక్టులను అధ్యయనం చేసేందుకు గానూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ బృందం లండన్ చేరుకుంది. ఈ పర్యటనలో భాగంగా అక్కడ పలు కీలక ప్రాజెక్టులను పరిశీలించి, అమరావతిలో అమలు చేయగలిగే ఆధునిక పట్టణ ప్రణాళిక, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి అంశాలపై నారాయణ బృందం అధ్యయనం చేయనుంది. లండన్ కాలమానం ప్రకారం.. ఉదయం 11:00 గంటలకు లండన్ సిటీ కార్పొరేషన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ గ్విన్ రిచర్డ్స్‌తో మంత్రి సమావేశం కానున్నారు. ఈ భేటీలో అమరావతి అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, అంతర్జాతీయ సహకార అవకాశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే మధ్యాహ్నం 1:30 గంటలకు బెటర్సీ పవర్ స్టేషన్‌ను నారాయణ బృందం సందర్శించనుంది. అనంతరం థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాంతాన్ని పరిశీలించనుంది. సాయంత్రం 4:30 గంటలకు లండన్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి.. అక్కడి బ్రిడ్జ్, సరౌండింగ్ ఏరియాల అభివృద్ధి, ట్రాన్స్‌పోర్ట్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను అధ్యయనం చేయనుంది. బృందంలో మంత్రి నారాయణతో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్‌లు ఉన్నారు.

ముఖ్యమంత్రిని దూషించడం క్షంతవ్యం కాదు

- అంబటి వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి వర్మ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయాల్లో నైతిక విలువలకు పూర్తి వ్యతిరేకమని విమర్శించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని సోమవారం నాడిక్కడ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు కేంద్ర హోంమంత్రిని కలవవచ్చన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేత చేసిన అసభ్య వ్యాఖ్యల కారణంగా రాష్ట్ర కూటమి నేతలు వ్యతిరేకత వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని రాష్ట్రపతి, హోంమంత్రిని కలవాలనుకోవడం వైసీపీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని శ్రీనివాస్ వర్మ అన్నారు. గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైన వైసీపీకి.. ప్రతిపక్ష హోదా లేదని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం మంచిది కాదన్నారు. గౌరవ ప్రదమైన రాజకీయాలు చేయాలని ఆయన సూచించారు. ఏపీలో వైసీపీ ఆవిర్భావం కావడం రాష్ట్ర ప్రజల కర్మ అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను దూషించడం మంచిది కాదన్నారు శ్రీనివాస్ వర్మ. కొడాలి నాని, అప్పలరాజు, అంబటి రాంబాబు లాంటివారు దూషణలు చేస్తున్నా.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న జగన్ ఇలా మాట్లాడొద్దని చెప్పిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. భార్యాబిడ్డలను తిడుతుంటే జగన్ మోహన్ రెడ్డి ఆనందపడిన తీరును అందరూ చూశారని మంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు.

మేడారం జాతర విజయవంతం

- ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక
- మంత్రి సీతక్క వెల్లడి

ములుగు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : మేడారం సమక్క – సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నా మన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క ప్రస్తావించారు. అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారని ఫైరయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370